వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 24, ఆగష్టు 2025 16 పేజీలు




# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలకలం





- విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు..
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- తాగునీటిలో మోనో కలపడంతోనే విద్యార్థులకు అస్వస్థత
- విషయం బయటకు చెబితే కొడతానని విద్యార్థులను హెచ్చరించిన ఉపాధ్యాయుడు రాజేందర్
- పాఠశాలలో జరుగుతున్న వివరాలను వెల్లడించిన విద్యార్థులు
- ఉపాధ్యాయుడు రాజేందర్‌తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి సస్పెండ్
- వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

2 లో..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుక్రవారం కలుషిత మంచినీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## మహిళపై మిల్స్ కాలనీ ఎస్సై ప్రతాపం

హోటల్ నిర్వాహకులపై విచక్షణ రహితంగా దాడి

గతంలోనూ వివాదాలకు కారణమైన ఎస్సై

తప్పుడు కేసులు పెట్టడంలోనూ ఘనాపాటి

2 లో..

వరంగల్ క్రైం ఆగస్టు 23 ప్రభాతవార్త : స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహారించాలని పిర్యాధులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీసు అధికారులకు సూచిస్తున్నారు. అప్పగించిన పనులను, ప్రజలపట్ల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని సమావేశాలను నిర్వహిస్తున్నారు. నేనే పోలీస్ నాకెదురు ఎవరూ అంటూ కొందరు పోలీస్ అధికారుల తీరు పోలీస్ శాఖకు మచ్చ తెస్తున్నారు. ఇదే పంతాలో వరంగల్ మిల్స్ కాలనీలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ అనే ఎస్సై వ్యవహారం సామాజిక మధ్యమాల్లో జోరుగా చక్కర్లు కొడుతుంది.

ఇటీవల ఎ.ఎస్.పికి ఫిర్యాదు చేసిన బాధితులు



## కొండా సురేఖ చొరవతో అర్చకులు, ఈవోలకు పదోన్నతులు



2వ పేజీలో...

ఏళ్లుగా పెండింగ్లో ఉన్నసమస్యకు మంత్రి కృషితో పరిష్కారం..

అర్చకులకు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్

## ఎసిబి వలలో చిక్కిన డోర్నకల్ సిఐ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులు కాసులకు కక్కుర్తి పడి ఖాకిలకే మచ్చ తెస్తున్నారు. ఇటీవల సూర్యాపేట డిఎస్పి ఉదాంతం మరువక ముందే మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎసిబికి పట్టుపడ్డాడు.

వివరాలు 16వ పేజీలో...



# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలకలం..

- విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు..
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- తాగునీటిలో మోనో కలపడంతోనే విద్యార్థులకు అస్వస్థత
- విషయం బయటకు చెబితే కొడతానని విద్యార్థులను హెచ్చరించిన ఉపాధ్యాయుడు రాజేందర్
- పాఠశాలలో జరుగుతున్న వివరాలను వెల్లడించిన విద్యార్థులు
- ఉపాధ్యాయుడు రాజేందర్‌తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి సస్పెండ్
- వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుక్రవారం కలుషిత మంచినీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాలను వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురయ్యామని తెలిపారు. ఉపాధ్యాయులు తమను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల సైన్స్ టీచర్ రాజేందర్ మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నాడని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయులను, వంట మనిషిని సస్పెండ్ చేయడంతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు సత్యనారాయణ రావు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన పేద కుటుంబాల విద్యార్థులను తల్లితండ్రులు చదివించుకోవాలన్న ఉద్దేశ్యంతో వసతి గృహాల్లో ఉంచుతున్నారని, పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మొగుల్లపల్లి మండలంలోని కొరికిషాల కెజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎస్వో విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్‌ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేసి విద్యార్థులతో ముఖాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. 24 గంటలు నిరంతరాయ వైద్య సేవలు అందించాలని, వైద్యుల పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









## కొండా సురేఖ చొరవతో అర్చకులు, ఈవోలకు పదోన్నతులు

### ఏళ్లుగా పెండింగ్లో ఉన్నసమస్యకు మంత్రి కృషితో పరిష్కారం

### అర్చకులకు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్

వరంగల్ బ్యూరో, 23 ఆగస్టు, ప్రభాత వార్త

దేవాదాయ శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయాల అర్చకులు, ఈవోలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ పదోన్నతి పొందిన అర్చకులు, ఈవోలకు ఆర్డర్ కాపీలను అందజేశారు. వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చక, సిబ్బందికి జీవో ఎంఎస్.నం.261 ప్రకారం14 వేదపరాయణం చేసేవారికి గ్రేడ్III నుంచి II, గ్రేడ్II నుంచి I, 2పోస్టులు మొత్తం 16 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. వీరికి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. ఈఓ గ్రేడ్III నుంచి ఈఓగ్రేడ్II ఇద్దరు, మోఫిసిల్ సీనియర్ అసిస్టెంట్ నుంచి ఈఓ గ్రేడ్II ఒకటి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నుంచి కన్వర్షన్ ఆఫ్ సర్వీసెస్ కింద ముగ్గురు అభ్యర్థులకు ఈఓ గ్రేడ్III గా మంత్రి సురేఖ ఉత్తర్వులను అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ క్యాటగిరిలో పదోన్నతులు పొందాల్సిన ఫీడర్ క్యాటగిరీస్ అయిన ఈఓ గ్రేడ్I, మోఫిసిల్ సూపరిండెంట్స్, ప్రముఖ దేవాలయాల్లోని ఏఈఓల సీనియారిటీలు వివిధ కారణాలతో ఆగిపోగా.. ప్రభుత్వం సమీక్షించేందకు ఉత్తర్వులు జారీ చేసింది. డిపార్ట్మెంటల్ పదోన్నతులను త్వరితగతిన పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిబ్బందితో పాటు... జీఏడీలో పనిచేసిన అనుభవం ఉన్న విశ్రాంత ఉద్యోగులతో కమిటీ వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఏడీసీ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ రామకృష్ణరావు, డిప్యూటీ కమిషనర్ వినోద్ కుమార్, కృష్ణప్రసాద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ దేవాదాయ శాఖలోని ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పదవీ వీరమణ చేసిన అర్చక, ఇతర ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.4.00 లక్షల నుంచి రూ.8.00 లక్షలకు పెంచడానికి, హోసింగ్ లోన్లో రూ.10 లక్షల వరకు బ్యాంకు వడ్డీ, ఇతర సౌకర్యాలు అర్చక సంక్షేమ నిధి ద్వారా లబ్ధి చేకూర్చేందుకు మంత్రి సురేఖ ప్రత్యేకంగా కృషి చేశారు. దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఇతర సిబ్బంది నలుగురికి మెడికల్ రీయంబర్స్మెంటు ప్రొసిడింగ్స్ అందజేశారు.10 ఆలయాల అభివృద్ధికి చర్యలుయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి దేవస్థానం బంగారు గోపురం మొదలు కొని దేవాదాయశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సురేఖ ఎండోమెంట్ డైరెక్టర్ వెంకటరావు ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 10 పెద్ద దేవాలయాల అధివృద్ధి కోసం భక్తులకు మెరుగైన వసతుల కల్పించేందుకు మాస్టర్ ప్లాన్కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

## మహిళపై మిల్స్ కాలనీ ఎస్సై ప్రతాపం

### హోటల్ నిర్వాహకులపై విచక్షణ రహితంగా దాడి

### గతంలోనూ వివాదాలకు కారణమైన ఎస్సై

### తప్పుడు కేసులు పెట్టడంలోనూ ఘనాపాటి

### ఇటీవల ఎ.ఎస్.పి కి ఫిర్యాదు చేసిన బాధితులు

వరంగల్ క్రైం ఆగస్టు 23 ప్రభాతవార్త :

స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహారించాలని పిర్యాధులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీసు అధికారులకు సూచిస్తున్నారు. అప్పగించిన పనులను, ప్రజలపట్ల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని సమావేశాలను నిర్వహిస్తున్నారు. నేనే పోలీస్ నాకెదురు ఎవరూ అంటూ కొందరు పోలీస్ అధికారుల తీరు పోలీస్ శాఖకు మచ్చ తెస్తున్నారు. ఇదే పంతాలో వరంగల్ మిల్స్ కాలనీ లో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ అనే ఎస్సై వ్యవహారం సామాజిక మధ్యమాల్లో జోరుగా చక్కర్లు కొడుతుంది. తాజాగా మిల్స్ కాలనీ పరిధి ఫోర్ట్ రోడ్డులో ఓ బిర్యానీ పాయింట్ లో మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్ నైట్ డ్యూటీలో భాగంగా రౌండింగ్ చేశారు. రెడ్ బకెట్ అనే బిర్యానీ నిర్వాహకులు రాత్రి సిసి కెమెరా రికార్డ్ ప్రకారం రాత్రి 12వరకు తెరిచి ఉంది. ఇదే అదునుగా ఎస్సై సిబ్బందితో కలిసి బిర్యానీ సెంటర్ లోకి ప్రవేశించి తనికీలు చేశారు. మాటా మాటా ఏం జరిగింది తెలియదుగాని వీడియో రికార్డ్ ఆధారంగా మొదట నడి మహిళపై ఎస్సై చేయి చేసుకోవడం ఆ తర్వాత వాళ్ళ అబ్బాయిని కొట్టడం కనిపిస్తుంది. ఒకవేళ హోటల్ లేట్ నైట్ తెరిచి ఉంచితే బెదిరించడం లేదా స్టేషన్ కు తరలించడం ఇంకనూ రౌండ్ లో తిరిగి వచ్చేవరకు క్లోస్ చేయాలనీ వార్నింగ్ ఇవ్వచ్చని స్థానికంగా కొందరు వాదిస్తున్నారు. అదే రోడ్డుపై అధికార పార్టీ కార్యకర్త ఫుల్ నైట్ ఓ పాన్ షాప్ బెల్ట్ షాప్ నడిపిస్తున్నాడని, మండి బజార్ లో ఓ బిర్యాని పాయింట్ 24గంటలు నడుస్తుందని, ఇలాంటివి వరంగల్ డివిజన్ పరిధిలో ఇంకనూ ఉన్నాయని వాటిపై లేని ఆరాటం ఓ మహిళా పెద్దమనిషిపై ఎందుకని మరికొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. సదరు ఎస్సై పై గత రెండు వారాల క్రితం మట్టెవాడ లో ఎ.ఎస్.పి కి మరో బాధితులు పిర్యాదు చేసినట్లు సమాచారం. గంజాయి స్మగ్లర్లు రౌడీ మూకలు, దొంగలను వదిలి వ్యాపారం నిర్వహించుకునే తల్లి కొడుకుపై విచక్షణ రహితంగా దాడి చేయడం హేయమైన చర్యగా ప్రజాసంఘాలు సామాజికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సహనం కోల్పోతున్న ఇలాంటి అధికారిపై ఉన్నత ధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

**- దీక్షను అడ్డుకున్న పోలీసులు**

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23 ప్రభాతవార్త :**




పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కూడా మాజీ చైర్మన్ మాస్టర్ జి విద్యాసంస్థల అధినేత ఎస్. సుందర్‌రాజ్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుందర్‌రాజు హాజరై దీక్ష చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులకు పూలమాలలు వేసి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ప, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయకుండా విద్యార్థులను గోస పెడుతుందన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయాలన్నారు పెండింగ్ బకాయిలు విడుదల చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను అందరిని కలుపుకొని ఎమ్మెల్యేల ఎంపీల మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగ సమస్యలపైన దృష్టి పెట్టి రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని వారు రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, ఎండి ఇస్మాయిల్, పవన్ కుమార్, రాకేష్ రెడ్డి, అరుణ్ కుమార్, ప్రదీప్ కృష్ణ, సందీప్, రాజకుమార్, రాహుల్, సాయి, పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

**-ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలి**

**దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త**




గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలనను కాపాడుకోవాలని ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో శనివారం థౌసండ్ పిల్లర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్ట్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటే ఉచిత విద్యా, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, రావాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే మన అందరి బాధ్యత అన్నారు. పాఠశాలలను కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తారన్నారు. థౌసండ్ పిల్లర్ వైస్‌క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రాజగోపాల్, జోనల్ చైర్మన్ బొప్పరి సోమయ్య, మాజీ సర్పంచ్ పెండ్యాల మమతరాజు, విద్యా కమిటీ చైర్మన్ ఓరుగంటి కవిత, తిరుపతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మీ, ఉపాధ్యాయురాలు జ్యోతి, పెండ్యాల రాము, కుమార్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

**నెక్కొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త**




వ్యక్తిపై ఆకారణంగా గొడవపడి దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన సంఘటన శనివారం నెక్కొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నెక్కొండ గ్రామానికి చెందిన ఈదునూరి విష్ణువర్ధన్ అనే వ్యక్తి నెక్కొండ గ్రామంలోని తెలంగాణ తల్లి సెంటర్ వద్ద ఒక వ్యక్తితో అకారణంగా గొడవపడి, కొట్టిన విషయంలో సదరు ఈదునూరి విష్ణువర్ధన్ పై కేసు నమోదు చేసినట్లు, అంతేకాకుండా అతను తరచుగా గ్రామంలో వచ్చి పోయే వారిని డబ్బులు వసూలు చేస్తు ఇబ్బందులు పెడుతూ, గొడవలు పడుతుండటంతో అతని పై కేసులలో జైలుకు పంపించినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

## నెక్కొండలో మండల స్థాయి కృత్యమే

**నెక్కొండ ,ఆగస్టు 23, ప్రభాతవార్త**

మండల స్థాయి కృత్యమేల కార్యక్రమం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమమును మండల విద్యాధికారి రత్నమాల ప్రారంభించి మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులకు కృత్యాలను తయారు చేసి విద్య బోధన చేయడం వల్ల విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు అర్థమవుతాయని, అదేవిధంగా కృత్యాలను ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలకు బోధించినట్లయితే ఎక్కువ రోజులు వారు పాఠ్యాంశాలను గుర్తించుకునే అవకాశం ఉంటుందని, ఉపాధ్యా యులందరూ ఆదిశగా కృత్యాల తయారీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై చక్కగా పాఠ్యాంశాలకు అనుగుణంగా కృత్యాలను తయారుచేసి పిల్లలకు బోధించిన అనంతరం వాటిని తరగతి గదులలో భద్రపరచుకున్నట్లయితే ప్రతి సంవత్సరము విద్యార్థులకు సులభంగా బోధించడానికి అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులకు సూచించారు. నెక్కొండ చంద్రుగొండ అలంకానిపేట కాంప్లెక్స్ పాఠశాలల హెడ్మాస్టర్లు రంగారావు, మమత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పిలు సుమలత, లావణ్య, దేవేందర్, శ్రీనివాస్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ ని కలిసిన డాక్టర్ శేషు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



స్థానిక సంస్థలలో 42శాతం బిసి రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కి బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఒక నివేదిక అందజేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లులో ఉన్నలోపాలు రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న అడ్డంకులు సవాళ్ల సమస్యలను రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న మార్గాలను నివేదిక ద్వారా కమిషన్ చైర్మన్ కి అందజేశామని డాక్టర్ శేషు తెలియజేశారు. తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతోనే 69శాతం రిజర్వేషన్ సాధించాయనే విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిజర్వేషన్లు సాధించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినారని, రిజర్వేషన్ల సాధనలో ఒకసుదీర్ఘ చట్ట రాజ్యాంగ న్యాయ ప్రక్రియ ఇమిడి ఉందని డాక్టర్ శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఎంబిసి కార్పొరేషన్ తరహాలోనే సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసేవిధంగా కమిషన్ ప్రభుత్వానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకి ఉన్న అన్నిమార్గాలను ఉపయోగించుకొని రిజర్వేషన్ల సాధనకి కమిషన్ ప్రభుత్వం కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

## న్యాయబద్ధంగా భూములను కొనుగోలు చేశాము

**-మా భూములను కాపాడండి**

**పర్వతగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

మేము న్యాయబద్ధంగా భూములను కొనుగోలు చేస్తాము మా భూములను కాపాడండి అని శనివారం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు పర్వతగిరి గ్రామస్తులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కంఠం భూమి మి గ్రామ కంటానికే కానీ ప్రభుత్వ భూమి కాదని కోర్టు తీర్పుతో అన్ని ఆధారాలు చూసుకుని ఇళ్ల స్థలాల కోసం 200 గజాల చొప్పున కొనుగోలు చేశామని మా ఇళ్ల స్థలాలు పోతాయని మా గ్రామానికి చెందిన కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, మా ఇళ్ల స్థలాలను కాపాడాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాలోత్ రాంధన్, మాలోత్ పత్య, మాలత్ శ్రీను, సరిత, బాలమ్మ, సెట్య, వినీష్ తదితరులు ఉన్నారు.



## బి. అరుణలతకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో బి. అరుణలత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. డాక్టర్ బోట్ల అరుణలత "డెవలప్మెంట్ ఆఫ్‌లో పవర్ జీఎన్ఎస్ఎస్ కొరిలేటర్ ఫర్ రియల్ టైం సాఫ్ట్వేర్ డిఫైన్డ్ రిసీవర్ " అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య జి. కనకదుర్గ కో గైడ్ డాక్టర్ పి. చంద్రశేఖర్‌ల పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు. సిద్ధార్థనగర్ కాజీపేటకు చెందిన డాక్టర్ అరుణలతను పలువురు అధ్యాపకులు కుటుంబ సభ్యులు మిత్రులు అభినందించారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

**నర్మెట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**




నవభారత్ సాక్షరాస్యతా కార్యక్రమం ఉల్లాస్‌లో భాగంగా నర్మెట్ట మండలకేంద్రంలో శనివారం ఉపాధ్యాయులకు, వీవోఏలకు రిసోర్స్ పర్సన్స్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యం. ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనే ధ్యేయంగా అందరూ పనిచేయాలని పేర్కొన్నారు. నర్మెట్ట ఎంపిడివో, టాస్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలంవేణు, రిసోర్స్ పర్సన్స్ పవన్ రాజ్, దామోదర్ పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో సీపీఎస్ ఉద్యోగుల నిరసన

**నర్మెట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



శనివారం బ్లాక్ డేగా పాటిస్తూ ఉద్యోగాల సంఘం నాయకులు శనివారం నల్ల బ్యాడ్జీలతో తమ తమ కార్యాలయాల ఎదుట నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగులు తాసిల్దార్ మోహసీన్ ముస్తాబాకు వినతి పత్రం అందజేయగా ఎంపీడీవో అరవింద్ చౌదరి ఎంఈఓ మడిపల్లి ఐలయ్య తమ సిబ్బందితో కలిసి కార్యాలయాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులపాలిటీ బ్లాక్‌డే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగ సంఘాలు కోరుతున్నా తిరిగి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం శోచనీయమని ఉద్యోగ సంఘాల నాయకులు అన్నారు.

# కాటారం వార్త

# మండల పరిషత్ నిర్మాణానికి రూ.కోటి యాభై లక్షలు మంజూరు

**-నిధులు మంజూరుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు**

**-పలిమెల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు**

**-పలిమెలలో మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం**

మహదేవపూర్(పలిమెల), ఆగష్టు 23, ప్రభాతవార్త

పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి ప్రభుత్వం నుండి కోటి యాభై లక్షలు మంజూరు చేసిందని, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలానికి తెలంగాణ ప్రభుత్వం కోటి 50 లక్షల రూపాయల నిధులను నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మాణం కోసం మంజూరు చేసిందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దండేర రాజేందర్ తెలిపారు. నిధుల మంజూరులో కీలక పాత్ర పోషించిన



రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకి శ్రీధర్ బాబు గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటుతో పలిమెల, పంకెన, దమ్మూరు, సర్వాయిపేట, లెంకలగడ్డ, మోదేడు, నీలంపల్లి, ముకునూరు గ్రామాలతో సహా మండలంలోని ప్రతి గ్రామానికి ప్రభుత్వ పథకాలు మరింత వేగవంతంగా చేరతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు దగ్గరగా ఉండి, ప్రజల అవసరాలకు తక్షణమే పరిష్కారం దొరకేలా ఉంటుందన్నారు. పలిమెల మండల ప్రజల తరుపున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ చారిత్రాత్మక మంజూరును ఘనంగా స్వాగతించారు. మండల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలిమెల మండల కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మంత్రి శ్రీధర్‌బాబు ఫొటోకు పాలాభిషేకం నిర్వహించారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను అభినందిస్తూ పూలమాలలతో ఘనంగా స్వాగతించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..పలిమెల మండలానికి ఇది ఒక చారిత్రాత్మక రోజని, మారుమూల ప్రాంతంగా ఉన్న ప్రాంతం ఇప్పుడు ప్రభుత్వ దృష్టిలోకి వచ్చిందన్నారు. శ్రీధర్ బాబు కృషి వలన మాత్రమే ఇది సాధ్యమైందన్నారు. అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు" అని తెలిపారు. స్థానిక గ్రామస్తులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ -"ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మండలానికి రాలేదన్నారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, రహదారులు, తాగునీరు వంటి రంగాలలో కూడా మరింత అభివృద్ధి జరుగుతుందని నమ్ముతున్నాం" అని అన్నారు. పాలాభిషేక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, యువనాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున ఉత్సాహంతో పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతను సక్రమంగా నిర్వహించాలి

**-మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి**

**-గిరిజన బాలుర హస్టల్ ఆకస్మిక తనిఖీ**

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త



వసతి గృహ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆహార నాణ్యతను పాటించాలని కాటారం మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలుర రెసిడెన్షియల్ హస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా హస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా హస్టల్ ఆవరణలోని మరుగుదొడ్లు, త్రాగునీటి సరఫరాను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు అందించే త్రాగునీరు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ప్రతి రోజు క్లీనింగ్ చేసి విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీటిని అందించాలన్నారు. అదేవిధంగా వంటశాలను పరిశీలించి స్టోర్ రూంలో ఉన్న ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి ఆహారాన్ని అందించాలని, ఆహార పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలు పెట్టి ఉంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ..హస్టల్‌లో ఆహారం బాగా వడ్డిస్తున్నారా, సౌకర్యాలు, బోధన బాగుందా అని అడిగి తెలుసుకున్నారు. ఏదేని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఉపాధ్యాయులకు బయపడవద్దని, సమస్యను మా దృష్టికి తీసుకువస్తేనే మీ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో గిరిజన బాలుర హస్టల్ బోధన, బోధనేతర సిబ్బంది, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఏటీసీ సెంటర్‌లో కొత్త కోర్సులపై అవగాహన

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఉన్నటువంటి ఏటీసీ సెంటర్‌లో 172 కొత్త కోర్సుల గురించి వివరించి అవగాహన కల్పించారు. కాటారం మండలకేంద్రంలోని మండల సమాఖ్యలో సమావేశాన్ని నిర్వహించగా వరంగల్ లేబర్ జాయింట్ కమీషనర్ రాజేంద్రప్రసాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా లేబర్ అధికారిణి వినోదలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఏటీసీ యొక్క నూతన కోర్సుల గురించి తెలుసుకోవడంతో పాటు మీయొక్క గ్రామాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి దొరికేలా ఏటీసీ సేవలను సద్వినియోగం పర్చుకునే విధంగా వారికి వివరించి ఉన్నతులుగా ఎదిగేందుకు దోహదపడాలని సూచించారు. ఏటీసీలోని నూతన కోర్సులలో యువత అత్యధికంగా చేరాలని కోరారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఐటీఐ కన్వీనర్ జుమ్మా నాయక్, కాటారం ఐటీఐ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోలి తిరుపతితో పాటు తదితరులు ఉన్నారు.

## కాటారంలో నిషేధిత గుట్కాల పట్టివేత

**-రూ.3.02లక్షల విలువ చేసే సామాగ్రి స్వాధీనం**

**-నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త

కాటారం మండలంలోని పలు చోట్ల కాటారం పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దీంతో నిషేధిత అంబార్, గుట్కాలు పట్టుబడినట్లు కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని మూడు దుకాణాలల్లో, దేవరాంపల్లిలోని ఒక దుకాణంలో తనిఖీలు చేపట్టగా రూ.3.02లక్షల విలువ చేసే అంబార్, గుట్కా ప్యాకెట్లు పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన వాటిని స్వాధీనం చేసుకొని, వీటిని విక్రయిస్తున్న బీరెల్లి రమేష్, చౌదరి జాంతారం, అల్లాడి ప్రవీణ్, అనంతుల రాజ సమ్మయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంచందర్‌కు ఘన సన్మానం

మహాముత్తారం, ఆగష్టు 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన 'వార్త' దినపత్రిక పాత్రికేయులు కండెల రాంచందర్ ఇటీవలె నియమితులయ్యారు. కాగా శనివారం కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మండల నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రాంచందర్ రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించి మరిన్ని పదవులను పొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు సన్మానించడం పట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంచందర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కండెల రాంచందర్, ప్రధాన కార్యదర్శి మెత్కూరి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమల్ల రాజయ్య, పటట్ల యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, పోలంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాంనేని వెంకటరాజం, సీనియర్ నాయకులు నేకల రవి, ఇంతియాజ్ బేగ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టా పేరుతో ఆదివాసుల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదు

**-ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూల్‌సింగ్ నాయక్**

మహాముత్తారం, ఆగష్టు 23, ప్రభాతవార్త

పట్టా పేరుతో ఆదివాసుల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం నిమ్మగూడెంలోని గిరిజన, బలహీన వర్గాలకు చెందిన 900ల ఎకరాల భూములను బ్రాహ్మణ, వెలమ దొరలు మైదాన ప్రాంత గిరిజనేతరులు పట్టాల పేరుతో స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని, అట్టి భూములను గిరిజనేతరులు స్వాధీనం చేసుకుంటే ఊరుకునేది లేదని లంబాడి హక్కుల పోరాటం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ శనివారం ప్రకటన ద్వారా హెచ్చరించారు. 1953-56 సంవత్సరాలలో రెవెన్యూ శాఖ, అటవీ శాఖ అధికారులు గ్రామ రెవెన్యూ సరిహద్దుల క్రింద 900 ఎకరాలు కేటాయించారని, అట్టి భూములను అమాయక గిరిజనులకు తెలియకుండా స్థానికేతరులైన నాటి సర్వేయర్ జగన్నాథ రావు ముక్తేదారు, నిజామాబాద్‌కు చెందిన ఫారెస్ట్ అధికారి పట్టాలు చేయించుకున్నారని, కానీ అట్టి భూమి నిమ్మగూడెం ప్రజల చేతిలో సాగులో ఉందని, ఇట్టి భూమిని వదులుకునేది లేదని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. నాడు 18మంది గిరిజన రైతులపై ఫారెస్ట్ అధికారులు కేసులు నమోదు చేశారని, ఇట్టి కేసులకు ప్రజలకు అనుకూలంగా తీర్పు వచ్చిందని వివరించారు. 1965 ప్రాంతంలో పొగాకు సాగు కోసం ఆంధ్ర నుండి వలస రైతులు వచ్చారని, గిరిజన ఆధీనంలో ఉన్న భూములను కౌలుకు తీసుకున్నారని, ఇట్టి భూమిలో కొన్ని



సంవత్సరాలు పొగాకు పండించారని అన్నారు. ఇట్టి భూమిని రైతులకు తెలియకుండా అక్రమంగా పట్టాలు చేసుకున్న జగన్నాథరావు, ఫారెస్ట్ అధికారి 1980 ప్రాంతంలో ఆంధ్ర వాళ్లకు అమ్ముకున్నారని ప్రజలు వివరించారని పూల్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పాసుబుక్కులు పొందిన గిరిజనేతరులు కొంతమంది మధ్యవర్తుల ద్వారా రైతులకు డబ్బులు ఇప్పించి తెల్ల కాగితాలపై సంతకాలు చేయిస్తూ నయా నైజాం పరిపాలనను అమలు చేస్తున్నారని, ఇట్టి వ్యవహారాన్ని ప్రజల ముందు ఎండగడతామని హెచ్చరించారు. నిమ్మగూడెం గ్రామంలో అమాయక గిరిజనులను ఆర్థిక స్థోమతను బట్టి డబ్బులు తీసుకున్న రైతులు తిరిగి ఇవ్వరాదని, భూమి వదలరాదని పేర్కొన్నారు.

# కన్నతల్లి భూమిని కాచేసిన తనయుడు

**-పట్టించుకోని అధికారులు**

**-తనకు న్యాయం చేయాలని దీక్షబూనిన వృద్ధురాలు**

**-బాధితురాలకు అండగా ఎమ్మార్పీఎస్ నాయకులు**

నల్లబెల్లి,ఆగస్టు 23 ప్రభాతవార్త

నవ మాసాలు మోసి కనిపించి విద్యాబుద్ధులు నేర్పిన కన్నతల్లి నమ్మించి ఓ ప్రబుద్ధుడు తల్లి పేరుతో ఉన్న వ్యవసాయ భూమిని తన భార్య పేరు పై మార్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంఘటన నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత వృద్ధురాలి కథనం ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన లద్దనూరి రాజయ్య భార్య సూరమ్మ కు ముగ్గురు కుమారులు మొదటివాడు రమేష్ రెండవవాడు యుగంధర్ మూడోవాడు ప్రశాంత్ ఈ నేపథ్యంలో రెండోవాడైనటువంటి యుగంధర్ మోహు బాద్ జిల్లా గూడూరు మండలంలో ఎక్సైజ్ శాఖ పోలీస్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం తన తల్లి అయిన సూరమ్మ పేరుతో ఉన్న ఒక ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమిని అమ్మ నీకు పెన్షన్ ఇప్పిస్తాను అని నమ్మబలికి ఆ వృద్ధురాలను మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి ఇటీవల తల్లి పేరుతో ఉన్న ఆ భూమిని తన భార్య అయిన పరిపూర్ణ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. తన రెండవ



కుమారుడు యుగంధర్ తమ కోడలు పేరుతో తనను మోసం చేసి తనకున్న వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం ఆలస్యంగా తెలియడంతో లబోధిపోమంటూ గత నెలలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేసిన నాటి నుండి నేటి వరకు అధికారులు తన కుమారుని పై ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన వృద్ధ బాధితురాలు శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తనను మోసం చేసిన రెండవ కుమారునిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తనకు జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని కోరుతూ దీక్ష చేపట్టింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు. అన్నగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్ ఆ వృద్ధురాలు దగ్గరికి చేరుకొని భోజనం తినిపించడంతోపాటు అమ్మ నీకు అండగా ఉంటాము అని ధైర్యం చెప్పడంతో ఆ వృద్ధురాలు శాంతించింది వృద్ధాప్యంలో తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కుమారుడే తల్లిని మోసగించి తల్లి పేరుతో ఉన్న వ్యవసాయ భూమిని తన భార్య పేరు పై మార్చుకోవడం బాధాకరమని ఇలా మోసానికి పాల్పడిన లద్దునూరి యుగేందర్ ను ప్రభుత్వ విధుల నుండి తొలగించడంతోపాటు కఠినంగా శిక్షి ంచి తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమిని తల్లికి చెందాల జిల్లా కలెక్టర్ సర్వ చూపి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. వీరి వెంట ఆ సంఘం మండల నాయకులు పోలిపాక అరుణ్. కోయల రవీందర్ కొమ్ముక అశ్విని తదితరులు ఉన్నారు.

### వృద్ధురాలకు జరిగిన సంఘటనపై నోటీసులు అందజేశాం: తాసిల్దార్ ముప్పుకృష్ణ

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన లద్దనూరు సూరమ్మ అనే వృద్ధురాలకు సంబంధించిన విషయంలో ఆమె కుమారుడు తల్లిని నమ్మించి ఆమె పేరుతో ఉన్న ఒక ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమిని తన భార్య ప పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయం ఆ బాధితురాలు ద్వారా తమ దృష్టికి వచ్చిందని. దీనిపై విచారణ చేపట్టి తమ పై అధికారి అయినటువంటి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి వివరాలు తెలియజేయడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. గతంలోనే వృద్ధ బాధితురాలని ఇబ్బంది కి గురి చేసిన వారికి నర్సంపేట ఆర్డీవో నోటీసులు జారీ చేశారని దీనిపై మరో సారీ నర్సంపేట ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తామని స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణ ప్రభాతవార్తకు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

నర్సంపేట,ఆగస్టు 23 ,ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని పేదల సంక్షేమమే ధ్యేయంగా నూతన రేషన్ కార్డ్ పంపిణి కార్యక్రమాన్ని చేపడుతుందని నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్ అన్నారు.శనివారం నాలుగో వార్డ్ లోని 84 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గత టిఆర్ఎస్ పాలన కాలంలో 10 ఏళ్లలో అర్హులైన ఏ ఒక్కరి కూడా రేషన్ కార్డు అనేది ఇవ్వడం జరగలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన 2సంవత్సరాల చెప్పిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డ్ అందించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ చైర్పర్సన్ ఓర్సు తిరుపతి,వార్డ్ ఆఫీసర్ బాబు,కాంగ్రెస్ పార్టీ లీడర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యోలా చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు.మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకసిక్మంగా తనిఖీ చేశారు.ముందుగా రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలన్నారు.ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచితంగా వైద్యం రావాణా సౌకర్యం,మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు తప్పకుండా ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు.అనంతరం సిబ్బంది రిజిస్ట్రర్ పరిశీలించారు.మందులను నిల్వలను పెట్టే రిఫ్రిరేటర్ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కిరణ్రాజ్, రాకేష్, విజయ్కుమార్, హెచ్ఈఓ సాంబయ్యా, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పెన్షన్లు తక్షణమే పెంచాలి

నల్లబెల్లి,ఆగస్టు 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు భాగంగా పెన్షన్లు తక్షణమే పెంచాలని ఎమ్మెస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధూ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు పరికి కోర్నెల్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిద్దు మాదిగ ఎమ్మార్పీఎస్ నర్సంపేట అధ్యక్షులు కొలకనూరు నిరంజన్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆసరా పింఛన్లను తక్షణమే పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించబోయే మహాగర్జనలో భాగంగా ఈనెల 28న గీసుకొండ లోని ఎస్ ఎస్ గార్డెన్ లో పెన్షన్ దారుల సన్నాక సదస్సును నిర్వహించడం జరుగుతుందని దీనికోసం నల్లబెల్లి దుగ్గొండి సంగెం మండలాల అర్హులైన పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం నల్లబెల్లి మండల హడక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా పరికిరత్నం మాదిగతోపాటు అన్ని గ్రామాలకు సంబంధించిన బాధ్యతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ మనుగొండ ప్రసాద్ నాగేల్లి అనిల్ బొమ్మకంటి అనిల్ కొండే అశోక్ మొగిలి అరుణ్ విహెచ్పిఎస్ నాయకులు ఈదునూరి విజయ్ కుమార్ పరికి సూర్యం పరికి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ కిందపడి మహిళా దుర్మరణం

చెన్నారావుపేట,ఆగస్టు 23, ప్రభాతవార్త



ట్రాక్టర్ కిందపడి మహిళ దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్య పల్లెలో శనివారం నెలకొంది స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మంకు శశిరేఖ(60) అనే మహిళ ఇటీవల నూతన ఇంటి నిర్మాణం చేపట్టిందన్నారు ఇందులో భాగంగా ఉదయం మట్టి పోయిస్తుందన్నారు ఈ క్రమంలో డ్రైవర్ అజాగ్రత్త మూలంగా ట్రాక్టర్ మహిళ పై నుండి వెళ్ళింద న్నారు దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందన్నారు నూతన ఇంటి నిర్మాణం చేస్తుండగా ఇలా మహిళా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి మృతురాలికి ముగ్గురు కుమారులు ఉన్నారు కాగా నాడు తండ్రి మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో నేడు తల్లి ఇలానే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నేరుగా విలవించారు మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

**-కాంగ్రెస్ నాయకుల సంతాపం...:** కాంగ్రెస్ నాయకుడు మంకు కరుణాకర్ రెడ్డి తల్లి శశిరేఖ అకాల మరణం చెందడం పట్ల గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకులు సంతాపం తెలిపి మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు పరామర్శించిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్



వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ బ్లాక్ కభూక్య సురేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఈర్యా నాయక్ చేవ్వ వెంకన్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ వట్టే శ్రీనివాస్ రెడ్డి, తూటి పావని రమేష్,బాణోత్ వీరన్న నాయక్,బాలు నాయక్,బొంత సురేష్,జయేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పుల్లా రెడ్డి,ఆకుల అశోక్, తేజవత్ శివ, అశోక్ జిడ్డి బాబు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల పదవి బాధ్యతల స్వీకరణోత్సవ వేడుకలు

నర్సంపేట,ఆగస్టు 23, ప్రభాతవార్త



పట్టణంలోని గీతాంజలి డిజి స్కూల్లో విద్యార్థుల పదవి బాధ్యతల స్వీకరణోత్సవ కార్యక్రమం ప్రిన్సిపల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని తెలుపుతూ ఈనాటి విద్యార్థులే రేపటి నాయకులు అని విద్యార్థులు చదువుతోపాటు, నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచి అలవరచుకోవాలని ఇలాంటి మంచి అవకాశం గీతాంజలి డీజీ స్కూల్స్ అందిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కలలను నిజం చేయాలి

శ్రీనగర్ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి సీతక్క

ప్రధానోపాధ్యాయులు బుల్లి కొండ శ్రీనివాసుకు

మంత్రి అభినందనలు

**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** జన్మనిచ్చిన తల్లిదండ్రుల చదువు నేర్పిన గురువుల కలలను నిజం చేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్. అనసూయ సీతక్క అన్నారు. మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి రూపాయలు 20 లక్షలు మంజూరు కాగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సీతక్క అదే ఆవరణలో ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆహ్వానం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరును ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు చదువు నేర్పించిన గురువుల కలలను సాకారం అయ్యే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లికొండ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు అఖిల్ పాషా,



స్పెషల్ ఆఫీసర్.వంశీ ఏఈ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ లు రమల్, శంకర్ నాయక్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, మాస్సింగ్ అధ్యక్షులు, రవీందర్,నెమల్లపురి. శ్రీనివాస్,కామ. రమేష్,ఇమ్మడి. సమ్మయ్య, తొత్తూరి.రాజు,ఆకుల.మల్లేష్,బానోతు.సర్దార్,శ్రీను, అంగన్వాడీ టీచర్. బతోజు ఉమా, ఆరేళ్ళు.ఉమా,ఇంకా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు

సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

శుభాకాంక్షలు తెలియజేసి అభిమానం చాటుకున్న నాయకులు, కార్యకర్తలు



**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. బాదం ప్రవీణ్ పుట్టినరోజును పురస్కరించుకొని మంత్రి సీతక్క ఆయనకు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ములుగు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో బాదం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా జిల్లా లోని కళాకారులు సైతం బాదం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పాటు ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు లో ఘనంగా జరిగాయి. రైస్ మిల్లర్ల అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ జిల్లా రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న బాదం ప్రవీణ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా ప్రజానికం పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపి తమతమ అభిమానాన్ని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తన పుట్టినరోజు వేడుకలు ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిగాయని, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బాదం ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శోభన్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం ప్రతినిధి బృందం

**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఇటీవల ట్రాక్టర్ ప్రమాదం లో ప్రమాదావశాత్తు మృతి చెందిన దబ్బాకట్ల శోభన్ కుటుంబాన్ని సిపిఎం ప్రతినిధి బృందం శనివారం నాడు పరామర్శించి ఒక కింటా బియ్యం అందచేయడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ శోభన్ మృతి సిపిఎం పార్టీకి తీరని నష్టం అని అన్నారు. ఏజెన్సీ లో ఏ సమస్య ఉన్నా పార్టీ సహాయం తో అధికారుల దగ్గరికి పోయి సమస్య ల పరిష్కారం కొరకు కృషి చేసే వాడని అన్నారు.తునికాకు బోనస్ పైన పారెస్ట్ ఆఫీసు ముందు వందమంది గిరిజనులతో ధర్నా చేశాడన్నారు బొగ్గుల వాగుపై బొగ్గు ల వాగుపైన బ్రిడ్జి నిర్మాణం చేయాలని అనేకసార్లు అధికార దృష్టికి తీసుకుపోయేవాడు అన్నారు శోభన్ పోరాట ఫలితంగానే ఐలెవల్ బ్రిడ్జి సాంక్షన్ చేయడం జరిగిందని అన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రతి సమస్యపై స్పందించే శోభన్ మన మధ్య



లేకపోవడం చాలా బాధాకరమైన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన స్ఫూర్తితో మరిన్ని పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు గుండెబోయిన రవిగౌడ్. రత్నం ప్రవీణ్. జన్ను దేవేందర్. బిక్కినేని కొండల్ రావు.చెరుకుల శ్రీనివాస్.దబ్బాగట్లరవి గుమ్మడి రమేష్.ఆగబోయిన సాంబయ్య. గుండమీది వెంకటేశ్వర్లు.తో పాటు 10 మంది పాల్గొన్నారు.

## లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి

**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని వంచోత్కుకులపల్లి గ్రామానికి చెందిన ఆగబోయిన బాలయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందారు ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, మాజీ సర్పంచ్ మాలోత్ రవీందర్, మాజీ ఎంపీటీసీ మసిపెద్ది పుష్ప, సత్యనారాయణ రావు, గండి కుమార్, దొడ్డ వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బిక్కినేని శ్రీనివాసరావు, మాసిపెద్ది రాజేశ్వరరావు, కల్లెం శీను, బొద్దుల సారయ్య, ఆగబోయిన సాంబయ్య, బక్క రెడ్డి, దబ్బకట్ల రాజు, తంగళ్ళపల్లి కోమురయ్య, మేకల సూరయ్య, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పేద ప్రజలకు తీరని లోటు,

సిపిఐ జిల్లా నాయకుడు జంపాల రవీందర్

**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** శుక్రవారం రాత్రి అమరుడైన సిపిఐ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి లెజెండ్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ, పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ తో పాటుగా,సిపిఎం, ఎమ్మార్పీఎస్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ వారి మరణం వామపక్షాలకు, సామాజిక ఉద్యమాలకు,పేద, బుడుగు, బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు, వారికి నివాళులు అర్పించారు, పాల్గొన్న వారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్,సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రత్నం రాజేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మరాఠి రవీందర్, కోతి కార్తీక్,బిసి హక్కుల సాధన సమితి నాయకులు,, సిపిఐ జిల్లా సమితి నాయకులు ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, బండి నర్సయ్య, జక్కుల అయిలయ్య, మాతంగి శ్యాంసుందర్, రత్నం దామోదర్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు ముత్యాల రాజు,చెన్న వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వైద్య విద్యార్థుల మినీ బస్సును ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు ఆగస్టు 23 ప్రభాతవార్త :**



ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు ఆవరణలో రాష్ట్ర పంచాయతీ రాడిజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మినీ బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ మినీ బస్సు వైద్య విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయనైనదని దీనిని సద్వినియోగము చేసుకోవాలని వైద్య విద్యార్థులు బాగా చదవాలని ములుగు వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సమాజానికి మంచి సర్వీసు ఇవ్వాలని పేద ప్రజలకు సకాలంలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందిస్తూ ప్రజల అభిమానాన్ని వైద్యులు చురగుణాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణ కుమారి, వైస్ ప్రిన్సిపాల్, నర్సింగ్ ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి మెడికల్, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, వైద్య, నర్సింగ్ కళాశాల, ఫ్యాకల్టీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల యూరియా కష్టాలు ప్రభుత్వానికి కనబడడం లేదు.

కాకులమర్రి లక్ష్మణ్ బాబు,

బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు.



**మంగపేట ప్రభాతవార్త,** మంగపేట మండలం మల్లూరు ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ధర్నా కార్యక్రమం చేపట్టింది.బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే.నాగజ్యోతి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం అందించలేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం, వడగళ్ళ వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది, బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును రాజుల తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు.రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా చూడాలన్నారు.యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వానికి కన పడడం లేదా అని లక్ష్మణ్ బాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు,తుమ్మ మల్లారెడ్డి, తాటి కృష్ణ,భూక్యా జంపన్న, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మండలానికి ప్రతిరోజు రెండు లారీల యూరియా వస్తుంది

**గత సంవత్సరం ఆగస్టు నెల (1760) మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది**
**ఈ సంవత్సరం నేటి వరకు (1530) మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు ఇచ్చాం.**
**ఈ నెల చివరిలోపు( 230) టన్నుల యూరియా అందుబాటులోనే ఉంటుంది.**
**మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** శనివారం మండలానికి ప్రతిరోజు రెండు యూరియా లారీలు వస్తాయని, రైతులకు యూరియా ఈనెల చివరిలోగా అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి అన్నారు. అలాగే గత సంవత్సరం (2024) వర్షాకాలం ఖరీఫ్ సీజన్ పంటలకు మండలం వ్యాప్తంగా, జూన్ నెల నుండి (2200) మెట్రిక్ టన్నుల యూరియా అక్టోబర్ నెల వరకు పంట పొలాలకు యూరియా సరిపోయిందని, జితేందర్ రెడ్డి తెలిపారు. 2024వ సంవత్సరం జూన్, జూలై,ఆగస్టు, నెలలో(1760) మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘం సొసైటీలోకి, ఫర్టిలైజర్ షాపులలోకి దిగుమతి అయిందన్నారు. అదేవిధంగా (2025)ఈ సంవత్సరం జూన్, జూలై, ఆగస్టు ఈ నెలలో, (1530) మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు నేటి వరకు ఇవ్వడం జరిగిందన్నారు. గత పోయిన సంవత్సరం ఇదే ఆగస్టు నెల వరకు(230) మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి తక్కువ వచ్చిందన్నారు.(11) లారీల యూరియా, ( 230) మెట్రిక్ టన్నుల మండలానికి తక్కువ రావడానికి, గత వారం రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో, అలాగే మల్లంపల్లి బ్రిడ్జి రాకపోకలకు అంతరాయం కలిగినందున, వరంగల్ లారీ అసోసియేషన్ ట్రాన్స్పోర్ట్ సమ్మెలో ఉన్నారని, వరంగల్ హమాలీలు సమ్మెలో ఉండడం వలన, లారీలు సకాలంలో లోడు చేయనందున, మండలానికి (11) లారీల యూరియా నేటి వరకు తక్కువ వచ్చిందని జితేందర్ రెడ్డి అన్నారు. మండలానికి ప్రతిరోజు రెండు యూరియా లారీలు ఈ వారం రోజులు వస్తాయని రైతులకు యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులకు పంటలకు సరిపడా యూరియా అందుతుందని, మండల విద్యాశాఖ అధికారి వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి అన్నారు.

# ఇసుక లారీలను రోడ్లపై విచ్చలవిడిగా నిలుపవద్దు

**ఏ ఎస్ పి కి వినతి పత్రం అందజేసిన సిపిఎం బృందం**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 23:** ములుగు జిల్లా లోని వెంకటాపురం,మంగపేట, వాజేడు మండలాలలో నడుస్తున్న ఇసుక రీచ్ లో నీ లారీలకు ప్రత్యేక పార్కింగ్లు ఏర్పాటు చేయాలని , ఇసుక లారీలురోడ్లపై విచ్చలవిడిగా నిలుపుదల చేయకుండా చర్యలు చేపట్టాలని కోరుతూఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ కు సిపిఎం పార్టీ ములుగు జిల్లా బృందం శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్లు లారీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయింపు చేయాలని ,లారీల పార్కింగ్ విషయమే ఎస్పి ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలనీ, ఇసుక లోడింగ్ కు రోజువారి ఒక క్వారీకి 60 లారీలకు మాత్రమే డీడీల కు అవకాశం కల్పించాలనీ అన్నారు . ఇసుక ర్యాంపుల నిర్వహణ వలన రోడ్లు గుంతల మయం అవ్వడంతో పాటు రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయి, విద్యార్థు ం స్కూలుకు వెళ్లాలన్న , ఉద్యోగస్తులు ఆఫీసుకు వెళ్లాలన్న అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సు హాస్పిటల్స్ కి వెళ్లాలన్న లారీలు రోడ్లమీద నిలుపుదల చేయడంతో దారి లేక నానా అవస్థలు వాహనదారులు పడుతున్నారన్నారు., ఇసుక లోడింగ్ కు రోజువారి పరిమితి లేకపోవడంతో 100 లాది లారీలకు డీడీలు తీసుకొని రోడ్ల మీదికి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది రోడ్డు మీద ఇరువైపుల లారీలే నిలుపుదల చేయడంతో ప్రజా రవాణాకి అనేక ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. ఇసుక కాంట్రాక్టర్లు లోడింగుకు వచ్చే లారీలకు పార్కింగ్ స్థలాలు కేటాయించక పోవటం వలన



లారీలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లమీద అడ్డంగా నిలిపి వేస్తున్నారు. ఇసుక డంపింగ్ కూడా జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి పక్కనే ఉండటం వలన లారీలలో లోడింగ్ కూడా రోడ్డు మీదనే పెట్టి లోడ్ చేస్తున్నారు లారీలు అన్ని వరుసక్రమం లో రోడ్డు మీద నిలుపుదల చేస్తున్నారు ఇలా చేయటం వలన వచ్చి పోయే లారీల వలన ప్రజా అవసరాలకు ఇబ్బంది కనుక ఇకనుండైనా ఇసుక డంప్పింగ్ రోడ్డు పక్కన లేకుంట చూడాలనీ. పార్కింగ్ స్థలాలు ఇసుక కాంట్రాక్టర్లు కేటాయించాలనీ, రోడ్డు మీద ఇసుక లారీలను లేకుండా చర్యలు తీసు కోవాలనీ కోరారు.. ప్రజలకు ఇబ్బంది హాలో కొండ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గ్యానం వాసు, ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి, బి కృష్ణబాబు, దేవయ్య, ఎల్పి ముత్యాలు నాయకులు బి నరేష్, బి స్వామి, నర్సింగరావు, రవితేజ, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెరోడ్డకు ప్రగతి బాటలువేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*మేడారం (ప్రభాతవార్త ఆగస్టు 23)*

ఏజెన్సీలోని పల్లెల్లో రోడ్లకు ప్రగతి బాటలు వేస్తున్నారు. కాంగ్రేసుప్రభుత్వ కృతనిశ్చయంతో అభివృద్ధిపనులు చేస్తుందని కాంగ్రేసు పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పీరీల వెంకన్న, సీతక్క యువసేన జిల్లా అద్యక్షుడు చెర్పరవీందర్ అన్నారు. గడసినకొన్నెండ్లుగా పల్లెల్లో సరైనరోడ్ల సౌకర్యం లేక వర్షపు నీరంతా రోడ్లపై నిలిచి బురదగా ఉండేదన్నారు. కాంగ్రేసు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. ఈక్రమంలో మేడారం పరిది గ్రామాలలో ప్రతిగ్రామంలో బురదలేకుండా సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నారని తెలిపారు. ఎంతవర్షం కురిసినా రోడ్లపై బురదలేకుండా ఉంటుందని తొలిపారు. ఏగ్రామంలో ప్రతివార్డులో తప్పకుండా సి,సి రోడ్డునిర్మించారని తెలి పారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా సీతక్క కృషితో రోడ్లను అభివృద్ధి చేసెందుకు,, చర్యలు



చేపట్టిందన్నారు .అంతేకాకుండా ప,లంపనులకు ప్రతీరోజు కాలినడకన ఊరిలోనుంచి వెల్లేకూలీలకు సి సిరోడ్లు మంచి సౌకర్యంగా ఉంటున్నయన్నరు. ప్రీతిగ్రామం లో రోడ్లనిర్మాణం పనులు చేస్తున్నారని తెలిపారు. సీతక్కదృష్టికి గతంలో ఎన్నోగ్రామాల ప్రజలు ,నాయకులు, ప్రజా ప్రతినిధులు తీసుకెళ్లారన్నారు. ఈవిషయలు దృష్టిలో పెట్టుకుని గ్రామాలలో రోడ్ల నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల విస్వాన్ని వమ్ము చేయకుండా స్థిరంగా నిలిచేందుకు అభివృద్ధి పనులు దోహద పడుతున్నాయన్నారు. ఏగ్రామానికి వెల్లినా సీతక్క కృషితో చేపట్టిన పనులే కనిపిస్తున్న యన్నారు. కాంగ్రేసు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం గ్రామాలలో ప్రగతిబాటులు వేస్తుందన్నారు. అభివృద్ధి పనులతో ప్రజలు జె జే లు పలుకుతున్నారని తెలిపారు.

# అంగన్వాడీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక....

*గోవిందరావుపేట, ప్రభాతవార్త.*

అంగన్వాడి టీచర్స్ అండ్ హేల్పర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం గోవిందరావుపేట మండలం పసర పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ఎన్నిక జరిగింది. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులు గాదె సరోజన, ప్రధాన కార్యదర్శి కే సమ్మక్క, కోశాధికారి రుద్రమదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పద్మారాణి, వెంకటరమణ, ధనలక్ష్మి ,నరసమ్మ,సహాయ కార్యదర్శిలు పార్వతి, రుక్మిణి, లక్ష్మి, సరిత, లక్ష్మి నరసమ్మ.కమిటీ సభ్యులు మోక్ష రాణి, ప్రేమకుమరి,రేణుక,సరిత, రమ,భాగ్యలక్ష్మి, సూరమ్మ,సడాలు ,సుజాత, జ్యోతి,మల్లికార్జున, రమ, భవాని, రాజమ్మ, శోభ, రత్నకుమారి, విజయలక్ష్మి, సరిత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ఏటూరునాగారం వార్త

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

**భారతీయ జనతా పార్టీ**



**వెంకటాపురం టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోకుండా పాలకులు పరిపాలిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడిచిన పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇంద్రమ్మ ఇల్లు కేటాయించి నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ఇల్లు అందకుండా చేశారు ఇందిరమ్మ కమిటీలు అని చెప్పి మరో మోసానికి తెరలేపారు.అర్హులైన పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డు అందే విధంగా దృష్టి సారించాలని. గ్రామపంచాయతీలో సర్పంచ్ లేక పంచాయతీ నిధులు రాక గ్రామపంచాయతీ సెక్రటరీ పై పని భారం పడి ప్రజాసమస్యలు చెప్పిన పట్టించుకోని తీరుగా తయారవుతుంది .ఇట్టి సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వెంకటాపురం తాసిల్దార్ కి మెమోరాండం ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గునురి రమణ గారు వెంకటాపురం మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్. సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, జల్లిగంపల లక్ష్మీపతి, తుమ్మ సర్వేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్ గారు మండల జనరల్ సెక్రెటరీ నోముల శ్రీ కిషన్ సహాయ కార్యదర్శి కోయిల శీను. గగ్గూరి సత్యనారాయణ మొదలగు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వెంగళపురం వద్ద రోడ్డు ప్రమాదం

**ట్రాక్టర్ ను డీకొట్టిన మోటర్ బైక్,,**

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 23 )**మేడారం సమీపంలోని వెంగ్లాపురం ఊరిదగ్గర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది, గ్రామస్తులు తెలిపిన వుషయం నాట్లువేసెందుకోసం ఊరిలోని కొందరు, పక్కతండాకు చెందిన మరికొందరు నాట్లు వేసి తిరిగి ఇండ్లకు వెల్తున్నారు. ట్రాక్టర్ వెనెకనె



భైకుపై మరోక యువకుడు వస్తున్నాడు. వెంగ్లాపురం ఊరిచెవరకు రాగానె భైకుపై వస్తున్న ఆ యువకుడు ట్రాక్టర్ వెనుక బాగాన డీకొట్టాడు. . డ్రైవర్ ట్రాక్టర్ ను ఆపి వెనుకవైపున చూశారు భైకుగుద్దుకుని పడి ఉంది. కుడివైపున ఓ యువకుడు పడి స్రృహకోల్పోయి ఉన్నాడు. అంబులేన్స్ కి సమాచారం ఇచ్చారు ములుగు తరలిస్తున్నట్లు తెలిపారు. భైకు ముందుభాగం నుజ్జు నుజ్జెయింది.రోడ్డువెడల్పు లేకపోవడం,తొ తరచు రోజుకొ రోడ్డుప్రమాదం జరుగుతుందని, నార్లాపురం, వెంగళపురం, కొత్తూరు గ్రామాల కూలీలు, ప్రజలు తెలిపారు. ఆఏరియా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడారం దేవతల దర్శనాలకు వెల్లెవాహనాల రద్దీబాగా ఉంటుందని అంటున్నారు. అంతెకాకుండా ప్రతీరోజు నాట్లువేసేందుకు ట్రాక్టర్లలొ, బొలొరాల్లో కూలీలు వెల్తుంటారు వేగంగా వాహనాలు, భైకులు పోవడంతొ డికొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆ ఏరియా ప్రజలు అంటున్నారు. పోలీసు అధికారులు, మిగతాశాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## డ్రైనేజీలకు పట్టిన గ్రహణం వీడింది

నిర్మాణ పనులు ప్రారంభం

(పరకాల ప్రభాతవార్త)

సుమారు రెండు దశాబ్దాలుగా పరకాల పట్టణంలో శిథిలమైన డ్రైనేజీలకు పట్టిన గ్రహణం వీడింది. డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టకుండానే పట్టణంలో కొన్నిచోట్ల సీసీ రోడ్డు వేశారు. ప్రస్తుతం అవి కూడా గుంతల మయంగా మారాయి. ఇరవై ఏండ్లకు పైగా డ్రైనేజీలు శిథిలమై పూడుకుపోవడంతో పట్టణ ప్రజలు నానా ఇబ్బందులను బాధలను అనుభవించారు. తాజాగా ప్రభుత్వం పరకాల నియోజకవర్గానికి డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. ఈ క్రమంలో పట్టణంలోని పలు వీధుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. వరద బురదతో ఆ ప్రాంతవాసులు అవస్థలు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో డ్రైనేజీల



నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగితే పట్టణ సుందరీకరణకు సంపూర్ణ రూపుదాల్చినట్లవుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరకాల పట్టణంలోని అస్తవ్యస్త డ్రైనేజీ శిథిల వ్యవస్థ గురించి పలుమార్లు ఖివార్తఖి లో వరుస కథనాలు ప్రచురితం అయినా విషయాన్ని పట్టణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన మాజీ సర్పంచ్

పరకాల ఆగస్ట్ 23 (ప్రభాత వార్త )



పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు,మాజీ సర్పంచ్ బయ్య రాజేందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.రాజేందర్ కు మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడ్డదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను హరిగోస పెడుతున్నారని ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. రాజేందర్ తోపాటు కార్యకర్తలను పార్టీ ఆదరిస్తుందని కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకుల ు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

ధర్మసాగర్ ఆగస్టు 23 (ప్రభాత వార్త)

:బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ కె పట్టాభి రామ రావు అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రంలోని రైతువేదికలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ కె పట్టాభి రామ రావు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు.ముక్కు పచ్చలారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో



భవిష్యత్ నాశనం చేయవద్దని చదువు క్రీడలు సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

పరకాల ఆగస్ట్ 23 (ప్రభాత వార్త)

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐ.ఎం.ఏ ప్రధాన కార్యదర్శి డా అజిత్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల మండలం మల్లక్క పేట గ్రామం లో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున వివిధ రకాల స్పెషలిస్ట్ వైద్యులు, జనరల్ ఫిజీషియన్స్ , జనరల్ సర్జరీ విభాగ నిపుణులు , ఎముకలు కీళ్ళ వైద్య నిపుణులు, యూరాలజీ, గుండె, కంటి, స్త్రీ వైద్య నిపుణులు, అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ శిబిరం లో ఉచిత కంటి వైద్య పరీక్షలతో పాటు, ఉచితముగా షుగర్, బీపీ ఈసిజి లాంటిపరీక్షలతో పాటు,ఉచితముగా మందులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. పరకాల పరిసర గ్రామాల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని ఐ ఎం ఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా దొమ్మటి ప్రసన్న కుమార్ కోరారు.

## ఇన్స్పైర్ నామినేషన్లు సకాలంలో పూర్తి చేయాలి

విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 23 :

విద్యార్థుల్లో సృజనాత్మక, వైజ్ఞానిక వైఖరులను పెంపొందించడానికి ఇన్స్పైర్ అవార్డుల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుందని హనుమకొండ మండల విద్యాధికారి గుగులోతు నెహ్రూ నాయక్ అన్నారు. శనివారం హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన ఇన్స్పైర్ మనాక్ ఆన్లైన్ నామినేషన్స్ అవగాహన సదస్సుకు హాజరై ప్రసంగించారు. ఇన్స్పైర్ నామినేషన్ల తుదిగడువు వరకు వేచి చూడకుండా ఆగస్టు 31 లోగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయుటకై ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి మాట్లాడుతూ 2025 – 26 సంవత్సరానికి గాను విద్యార్థుల నుండి మంచి సృజనాత్మక పరిష్కారాలతో కూడిన ఆవిష్క రణలను పాఠశాల ఇన్స్పైర్ మానాక్ పోర్టల్ ద్వారా అప్లోడ్ చేయాలన్నారు. 6 నుండి 10వ తరగతి వరకుగల ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలలు 5 నామినేషన్ల చొప్పున 11,12 తరగతులకు రెండు నామినేషన్లు చొప్పున ప్రాజెక్టు ప్రతిపాదనలు చేయాల్సి ఉంటుంది. ప్రతిపాదనలను అప్లోడ్ చేసే సందర్భంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన సాంకేతిక సహాయక కమిటీ కృషి చేస్తుందని చెప్పారు

## వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధన లో పింగిళి కళాశాల రసాయన శాస్త్ర జాతీయ సదస్సు ముగింపు

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఆగస్టు 23 :పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో శనివారం "రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కెమికల్ అండ్ అలైడ్ సైన్సెస్ రీసెర్చ్"(ఆర్ టి ఈ సి ఏ ఎస్ ఆర్ 2025) అనే అంశంపై తెలంగాణ స్టేట్ హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వారి సహకారంతో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగిసింది.ఈ కార్యక్రమానికి పింగిళి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగ చైర్మన్ బిఓఎస్ ప్రొఫెసర్ టి సవితా జ్యోత్స్న మాట్లాడుతూ రసాయన మరియు అనుబంధ శాస్త్రాల పరిశోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నానో టెక్నాలజీ వంటి సాంకేతికతల సహకారంతో వినూత్న పద్ధతులతో వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించే దిశగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు, ఫార్మా రంగంలో సరికొత్త వ్యాక్సిన్లు, ఔషధాలు మరియు స్వయం సాధికారత సాధించే దిశగా పరిశోధన ఫలితాలు ఉండాలని సూచించారుకార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి రమేష్ మాట్లాడుతూ ఇలాంటి జాతీయ సదస్సులు విద్యార్థుల పరిశోధ నాసక్తిని, సృజనాత్మ కతను వెలికి తీసే విధంగా ఉన్నాయన్నా రు. మరొక గౌరవ అతిథి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంట ప్రిన్సిపల్ డా. బి రమేష్ మాట్లాడుతూ రసాయన శాస్త్రం వాటి అనుబంధ శాస్త్రాలు పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పనలో కంప్యూటర్ రంగంతో పోటీ పడుతూ సత్ఫలితాలు సాధిస్తున్నాయనితెలియజేశారు

## హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి చే జీవశాస్త్ర విషయ పుస్తకావిష్కరణ

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 23 :



ఉపాధ్యాయ నియామక పోటీ పరీక్షలను వ్రాసే అభ్యర్థులకు తెలుగు అకాడమీ ప్రచురించిన స్కూల్ అసిస్టెంట్ బయోలా జికల్ సైన్స్ విషయ పుస్తకము ఎంతో ఉపయోగపడుతుందని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో హన్మకొండకు చెందిన డాక్టర్ సుతారి సతీష్ రచన మరియు సంపాదకత్వం వహించిన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు అకాడమీ ప్రచురించిన ఈ జీవశాస్త్ర విషయ పుస్తకం హనుమకొండ జిల్లాకు చెందిన డాక్టర్ సుతారి సతీష్, డాక్టర్ ఓంకార్, డాక్టర్ పార్వతిలు రచయితలుగా ఉండడం ఎంతో గర్వకారణమని, జీవశాస్త్ర విషయం పట్ల వారికి గల అపారమైన పరిజ్ఞానాన్ని నిలవించి రూపొందించిన ఈ పుస్తక స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఉద్యోగస్తులకు చక్కగా ఉపయోగపడుతుందని పేర్కొంటూ ఇదివరకే తెలుగు అకాడమీ ద్వారా అనేక పుస్తకాలను రచించిన డాక్టర్ సుతారి సతీష్ ను,సహా రచ్చపురకార్యం. హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి చే జీవశాస్త్ర విషయ పుస్తకావిష్కరణ ఉపాధ్యాయ నియామక పోటీ పరీక్షలను వ్రాసే అభ్యర్థులకు తెలుగు అకాడమీ ప్రచురించిన స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ విషయ పుస్తకము ఎంతగానో ఉపయోగపడుతుందని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి తెలిపారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకారణాల గుర్తింపు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 23

:హన్మకొండ జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకారణాల గుర్తింపు మరియు నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించిందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి తెలియచేసారు. జిల్లా లోని 14 మండలాల నుండి 174 మంది విద్యార్థులు ( 90 మంది బాలురు, 84 మంది బాలికలు) హాజరయ్యారు. భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ నుండి వచ్చిన డా. కోమల్ పాద్, డా. రాజా హైదర్, డా. ఎన్ దీప్తి మాధవి ఫిజియోథెరపిస్ట్ శివ కృష్ణలతో కూడిన వైద్యబృందం విద్యార్థులలో గల శారీరక వైకల్యం, మేధో వైకల్యం, వినికిడి లోపం స్థాయిని పరిశీలన చేసి వారికి ఎటువంటి ఉపకరణం అవసరం ఉంటుందో నిర్ధారణ చేసి,త్వరలో ఉపకారణాలు అందచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సహిత విద్య సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బడివయసు కలిగిన దివ్యాంగ విద్యార్థుల కు ప్రత్యేక ఉపాధ్యాయుల చేత బోధన చేయిస్తున్నామని, వీరి సేవలను తల్లితండ్రులు ఉపయో గించుకోవాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలి

గుండాల, ఆగస్టు 23 ప్రభాతవాగ్గుండాల

మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, సామరస్యంతో నిర్వహించాలి అని స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తేజం రెడ్డి పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో నిర్వహించిన శాంతి భద్రతా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే వినాయక మండపాలు ముందుగానే పోలీసుల కుసమాచా మివ్వాలన్నారు,శోభాయాత్రల మార్గాలను ముందుగానే నిర్ణయించి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విగ్రహాల నిమజ్జనం కోసం గ్రామ పంచాయతీ సూచించిన చెరువులు, వాగులు లేదా ప్రత్యేకంగా గుర్తించిన ప్రదేశాలను మాత్రమే ఉపయో వాగించాల న్నారు.పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఆయన సూచిం చారు.గుండాల మండలంలో వినాయక చవితి వేడుకలు శాంతి, సామరస్యం, పర్యావరణ హితం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో జరగాలని ఎస్సై తేజం రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కే .ప్రకాష్ ,సిబ్బంది మహేష్, సైదులు, జహంగీర్, వసంతరావు తో పాటు అఖిలపక్షాల నాయకులు సింగారం ఉప్పలయ్య, ఇమ్మడి దశరథ ,తాళ్లపల్లి లక్ష్మీ నారాయణ, దార సైదులు, పొన్నగానినారాయణ పాల్గొన్నారు



# పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించండి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన మేయర్,కమీషనర్.**

వరంగల్ బ్యూరో, 23 ఆగస్టు, ప్రభాత వార్త



పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారుశనివారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్, కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను మెప్మా ఆర్.పి.లు, ఎస్ హెచ్ జిలు, బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా బల్దియా ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించే మట్టి వినాయకులను మెప్మా, బల్దియా సిబ్బందికి పంపిణీ చేస్తున్నామని, ఈ సంవత్సరం సుమారు 50 వేల విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిం చి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకోసం నగర ప్రజలకు ఆదర్శం గా నిలవడానికి బల్దియా తరపున ఆర్.పి.లు, ఉద్యోగులు, సిబ్బంది కి మట్టి విగ్రహాలను అందజేయడం జరిగిందని, నగర ప్రజలు పర్యావరణ స్ఫూర్తిని కొనసాగిస్తూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో మట్టి వినాయక ప్రతిమలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. చెరువులో నిమజ్జనం చేసిన మట్టి విగ్రహాల వల్ల చెరువు నీరు కలుషితం కాకుండా ఉంటాయని తెలిపారు.కమిషనర్ చాహాత్ బాజ్ పాయి మాట్లాడుతూ పిఓపి కు బదులు కాలుష్య రహిత మట్టి విగ్రహాలను పూజించే విధంగా ఎస్ హెచ్ జిలు, మహిళలలో చైతన్యం కల్పిస్తూ ప్రోత్సహించాలని అన్నారు. ఆదనవు కమిషనర్ జోనా, సి హెచ్ ఓ రమేష్,సి.ఎం.హెచ్.ఓ రాజారెడ్డి, ఎంహెచ్ఓరాజేష్,ఉప కమిషనర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**ఉన్నతాధికారుల**

**సమన్వయ సమావేశంలో కలెక్టర్లు**

వరంగల్ జిల్లా బ్యూరో, 23 ఆగస్టు, ప్రభాత వార్త



ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసువారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్లు ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి ఒకెరోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూగత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. కోట చెరువు లో వినాయక నిమజ్జనాన్ని నిషేధించినందున చిన్న వడ్డపల్లి చెరువులో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున క్రేన్ల సంఖ్యను పెంచి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మత్స శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చే ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.గణేష్ ఉత్సవ కమిటీ నిబంధనలను పాటిస్తూ ప్రణాళిక ప్రకారం మండలుల్ల సామరస్యంగా గణేష్ నిమజ్జనం జరిగేలా సహకరించాలని కోరారు.డీజే వాడకుండా శబ్ద కాలుష్యాన్ని తగ్గించి గణేష్ యాత్రను సాంస్కృతి సంప్రదాయాలతో సాగసంపాలని సూచించారు.ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ప్రసాదానికి ప్లాస్టిక్ కవర్లకు బదులు పేపర్ ప్లేట్స్ ని ఉపయోగించాలని కలెక్టర్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జనం ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద మరియు నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్స్లు ఎటువంటి దురదృష్టకర సంఘటన ల జరగకుండా ఉండేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారికేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లావ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ మున్నగు వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రేన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన కమిషనర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ, సాధికారత శాఖల మంత్రి ఆడ్లూరి లక్ష్మణ కుమార్ ను జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి శనివారం హన్మకొండ లోని హరిత కాకతీయ హోటల్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలి:

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ జిల్లా బ్యూరో, 23 ఆగస్టు, ప్రభాత వార్త



నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధుల ను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో నిర్వహించిన స్మార్ట్ సిటీ మిషన్ కు చెందిన అభివృద్ధి పనుల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూస్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా నగర అభివృద్ధికి కొనసాగుతున్న ఫీనిషింగ్ స్టేజిలో ఉన్న పనులైన భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్, గ్రాండ్ ఎంట్రన్స్, ఫూట్ పాట్ తదితర పనులలో వేగం పెంచి అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మాధవి లత తో పాటు డిఈ లు ఏఈ లు స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, బాబులాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సొమ్ము బీహార్‌కు

**బీహార్ ఎన్నికల్లో అబద్ధ ప్రచారం**

**సొమ్ము లేదని వమ్ము చేస్తున్న సీఎం రేవంత్**

భీమదేవరపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును బీహార్ కు తరలిస్తున్నారని అనుమకొండ జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు సొమ్ము లేదని, అబద్ధాలు పలుకుతూ తెలంగాణ ప్రజలను వమ్ము చేస్తూ బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాన పత్రికల్లో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలుపరిచామని అబద్ధపు పత్రికా ప్రకటన ఇస్తూ ఇరు రాష్ట్ర ప్రజల ను వమ్ము చేస్తున్నారని అన్నారు. పత్రికా ప్రకటనలో ఆరు గ్యారెంటీ లపైనే కాకుండా నాలుగు పసలకు ఇవ్వాల్సిన రైతు భరోసా రెండు పసళ్ళకి ఇచ్చి తెలంగాణ రైతుల ను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ బ్యాంకు నమ్మడం లేదని పలుకుతూనే పక్క రాష్ట్రానికి పత్రికా ప్రకటనల ద్వారా సొమ్మునంత తరలించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

# శాంతి భద్రతలతో వినాయక నవరాత్రులు నిర్వహిద్దాం

**- వీహెచ్‌పీ జిల్లా నిర్వాహకులు**

**డా.మోహనకృష్ణ భార్గవ**

**జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

రానున్న వినాయక నవరాత్రులను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతల నడుమ ఉత్సవాలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా నిర్వాహకులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పిలుపునిచ్చారు. శ్రీ విశ్వావసు నామసంవత్సర వినాయక చవితి ఈనెల 27 బుధవారం వస్తుందని, ఉదయం 6గంటల నుంచి 11.35వరకు, మ12.30నుంచి 2.25గంటలు, సా4గంటల నుంచి రాత్రి8.30గంటల వరకు శుభ సమయాలు ఉన్నాయని తెలిపారు. వినాయకుడికి ప్రీతికరమైన బుధవారం వినాయక చవితి రావడం విశేషమని, తొమ్మిది రోజులకు మించి నిమజ్జనం ఆలస్యం చేయకూడదని, సెప్టెంబర్ 7వ తేదీ సంపూర్ణ చంద్రగ్రహణం వస్తున్నందున, గ్రహణం రోజు నిమజ్జనం చేయకూడదన్నారు. 8వ తేదీ నుండి పితృపక్షాలు ప్రారంభమవుతాయి కనుక



పౌర్ణమిలోపుగా నిమజ్జనాలు పూర్తి చేయాలని ఉత్సవాల నిర్వాహకులను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో హిందూ సమాజ భద్రత కోరుతూ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వివాదాలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని, సమన్వయం పాటించాలని కోరారు. ప్రతీమండపంవద్ద భద్రత ఏర్పాట్లు చేయాలని, నిర్వాహకులే సంరక్షణగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం తప్పకుండా చేయాలని, నిమజ్జనానికి చిన్నారులను దూరంగా ఉంచాలని కోరారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నవరాత్రులు నిర్వహించాలన్నారు. సత్సంగం భజనలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమాజానికి హిందూ ధర్మంపట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భక్తివిశ్వాసం ధార్మిక చైతన్యంతో కుల వర్గ జాతి భేదాలను వదిలి సామాజిక సమరసత సాధించేందుకు, ధర్మప్రచారానికి వినాయక నవరాత్రులను వేదికగా నిలపాలని, హిందూజాతి ఐఖ్యతను చాటిచెప్పి, జనగామ జిల్లాని ఆదర్శవంతమైన హిందూ సమాజంగా నిలుపుదామని ఆయన పిలుపునిచ్చారు.

జనగామ వార్త



## ఘనంగా శ్రీకృష్ణపల్లకి ఉత్సవ ఊరేగింపు

**బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక త్రైతసిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్య సన్నాయిలతో భగవద్గీత శ్లోకాలతో, జయ జయ ధ్యానాల మధ్య బచ్చన్నపేట మెయిన్ రోడ్ పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ, చేర్యాల, భువనగిరి, కమిటీల అధ్యక్షులు, సభ్యులు దేవేందర్, శ్రీనాథ్, ఉపేందర్, లింగస్వామి, యాదగిరి, శంకర్, ఎదునూరి రాజు, పాండు, లావణ్య, కవిత, నాగలక్ష్మీ, లత, సావిత్రి, రామ, శ్రీవాత్సవ్, శ్రీవిద్య, పాండు, బచ్చన్నపేట గ్రామ ప్రజలు వాణిపాఠశాల, రామకృష్ణ పాఠశాల, తుమ్మబలా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిష్టతో పనిచేసి నిరక్షరాస్యత నిర్మూలించాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



జాతీయ వయోజన విద్యకార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యత నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంపూర్ణ అక్షరాస్యత శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బచ్చన్నపేటలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ గ్రామానికి ఒక ఉపాధ్యాయుడు మహిళా సమాఖ్య నుండి ఒక ప్రతినిధి శిక్షణ పొంది గ్రామంలోని వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, వారు గ్రామంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయవలసి ఉంటుందని మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రతీఒక్కరు నిష్ఠతో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలసమాఖ్య మాదారపు రవి మాట్లాడుతూ వాలంటీర్లు నిష్ఠతో పనిచేసి నిరక్షరాస్యత నిర్మూలించాలని ఆయన కోరారు.

## గ్రామీణ రహదారులు మరమ్మతు చేపట్టాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

గ్రామీణ రహదారులు మరమత్తు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు బలరాములు అన్నారు. మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో రహదారులు అధ్వాన్నంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రోడ్లమీద బురద ఏర్పడడం వల్ల దోమలు వలన ప్రజలురోగాల బారిన పడుతున్నారన్నారు. వెంటనే కేశిరెడ్డిపల్లె గ్రామంలోని జనగామ నుండి కేసిరెడ్డిపల్లి మీదుగా బోనకొల్లురు మీదుగా వెళ్లే రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఇమ్మడి బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, నర్రారాజిరెడ్డి, ఉమ్మడి గాల్‌రెడ్డి, గూడెం లక్ష్మణ్, వేదపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తిలో గులాబీ పురుగు నివారణ పద్ధతులు

**తరిగొప్పుల, ఆగస్టు 23 ప్రభాతవార్త :**




పత్తి పంటలో వచ్చే తెగుళ్లు, గులాబీ పురుగు నివారణలో సస్యరక్షణ చర్యలు పాటిస్తు రైతులు అధిక దిగుబడులు పొందాలని ఏరువాక వ్యవసాయ కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డా. అనిల్‌కుమార్, వ్యవసాయకేంద్ర సమన్వయ కర్త శ్రీలత అన్నారు. మోడర్న్ ఆర్కిటెక్ ఫర్ రూరల్ ఇండియా(మారి) ఫౌండేషన్, లూయిస్ డ్రైఫ్రాస్ కంపెనీ, మారి కో-ఆర్డినేటర్ చాగంటి నరేష్ ఆధ్వర్యంలో బెటర్ కాటన్ ప్రాజెక్టులో భాగంగా, పత్తి పంటలో గులాబీరంగు పురుగు నివారణపై రైతులకు "జాగృతి" అవగాహన సమావేశం మండల కేంద్రం లోని రైతువేదికలో శనివారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డా. అనిల్‌కుమార్ మాట్లాడుతూ పత్తిపంటలో ప్రధాన సమస్యగా గులాబీరంగు పురుగు ఉధృతిని నివారించడానికి 8నుండి 10లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రసాయనిక పద్ధతి వ్యవసాయం కాకుండా సేంద్రీయ వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. అనంతరం ఎల్డిసి సంస్థ తరుపున దాదాపు 150 మంది బిసిఐ రైతులకు లింగాకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంకుషాపూర్ ఏఈఓ రేష్మ, బొంత గట్టు నాగారం ఏఈఓ ప్రవళిక, పియు కోఆర్డినేటర్ జంగిటి సాగర్, సంస్థ ప్రతినిధులు పరశురాములు, భీమగోని రాకేష్, ప్రేమలత, రజని, మోనిక, స్వామి, భాస్కర్, నరేష్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

**బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మృతురాలి అంత్యక్రియలకు సామాజిక నేత, బిఆర్ఎస్ నాయకుడు కోడూరి శివకుమార్ ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన కలకుంట్ల నరసమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో తాటికొండ రామాంజనేయులు, వేముల సంపత్, ఉమెంతల మల్లారెడ్డి, చల్ల మైపాల్‌రెడ్డి, ఏంటే శ్రీనివాస్, చెవిటి శ్రీకాంత్, ఇటికాల అభినయ్, అంబాల క్రాంతికుమార్, కందుకూరి నవీన్, గౌర రాములు, గునిగంటి అశోక్, ఈసమ్ బిక్షపతి, ఏనుగుల రమేష్, కొమ్ము ఐలయ్య పాల్గొన్నారు.



## భవిత స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

**జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



పాఠశాలలో చేపడుతున్న ప్లాట్‌ఫామ్ సివిల్ వర్క్స్ నాణ్యతతో చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శనివారం జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న భవిత స్కూల్‌ను విద్యాశాఖ అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ శనివారం సందర్శించారు. పాఠశాలకు 2లక్షల రూపాయలతో ఆట వస్తువులను అందించగా వాటిని స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో చేపడుతున్న ఫ్లాట్‌ఫామ్ సివిల్‌వర్క్స్ పరిశీలిస్తూ నాణ్యతతో చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక వసతులు గల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని, అందుకు అన్ని విధాలుగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, ఏడి మూర్తి, సీఎంఓ నాగరాజు, జనగాం ఎంఈఓ శంకర్ రెడ్డి, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**బచ్చన్నపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**




శనివారం పెన్షన్ విద్రోహదినంగా ప్రకటించి నల్లబ్యాడ్జిల ద్వారా ఉపాధ్యాయులందరూ నిరసన తెలుపాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని జడ్పీపాఠశాలలో ఉపాద్యాయులు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో టియూపిఎస్ మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజు, జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ విప్లవోద్యమ నేత సురవరం సుధాకర్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 23 ప్రభాతవార్త

సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమానికి, పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపంగా వారి చిత్రపటానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించి జాతీయ విప్లవోద్యమ నేతగా, మార్క్సిస్టు మేధావిగా ప్రపంచ కార్మిక నేతగా, విరోచిత విప్లవ పోరాటాలని మలుపు తిప్పిన సురవరం సుధాకర్ రెడ్డి గారు 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో



జన్మించి ఎఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా, జాతీయ కార్యదర్శిగా పనిచేశారని తదుపరి అఖిల భారత యువజన సంఘం జాతీయ కార్యదర్శిగా పనిచేశారని, తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని, 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన మంచి వక్తగా పేరొంది ఆ పదవులకు వన్నెతెచ్చారని, నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా చేయడంలో అయన ఎనలేని కృషి చేశారని, ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొన్న గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం , సిపిఐ మండల కార్యదర్శి అయిత యాకుబ్, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత , సిపిఐ కాలనీ శాఖ కార్యదర్శి పిట్టల సతీష్ పవన్ కుండే రాజు, గౌరబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

## ఉపాధ్యాయుడైన పరామర్శించిన మంత్రి సీతక్క

నర్సంపేట, ఆగస్టు23, ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయుడు వాసం కుమారస్వామిని మంత్రి సీతక్క శనివారం పరామర్శించారు. వారి వెంట బానోత్ రూఫ్ సింగ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంచ లక్మి, నారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నోస్కూల్ లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త




పట్టణ పరిధిలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నోస్కూల్ లో 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం తన రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని చంద్రయాన్ 3 నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా జరుపుకుంటున్నామన్నారు. ఆర్యభట్ట నుండి గగన్ యాన్ వరకు ప్రాచీన జ్ఞానం నుండి అనంత అవకాశాల వరకు అనే ఇతివృత్తంతో జరుపుకునే అంతరిక్ష రంగంలో భారత్ తిరుగులేని విజయాలతో అమెరికా, చైనా, రష్యా, జపాన్ వంటి దేశాలకు సాధ్యం కాని విధంగా అనేక విజయాలను నమోదు చేసిందని చంద్రయాన్ 1 ,2 ,3 ప్రయోగాలే కాకుండా చంద్రయాన్ 4 ప్రయోగానికి సన్నద్ధం అవుతుందని, 2035 నాటికి సొంతంగా స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉందని గుర్తు చేశారు. భారతదేశం చంద్రునిపై ఆగస్టు 23, 2023న చంద్రుని దక్షి ణ ధ్రువ ప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. విద్యార్థులు, యువత సైన్సును కేవలం ఒక కెరీర్ గా చూడకుండా ఉండాలని అంతరిక్ష పరిశోధన, సాంకేతికలు భారతదేశ నాయకత్వం పట్ల జాతీయ గౌరవాన్ని ప్రేరేపించాలని హద్దులు లేని ప్రయాణాన్ని చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమేష్, విజయ్, గౌతమ్, పూర్ణిమ, రాజ్ కుమార్, రమ్య, కృష్ణవేణి, హేమలత, నరసింహారెడ్డి, అనిత, విశాల, తదితరులు పాల్గొన్నారు.

## 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**-ఆశాలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి**

నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశలకు నెలకు 18000 రూపాయల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత కోరారు. నర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశాలకి జాబ్ చార్ట్ లో ఉన్న పనులు కాకుండా పారితోషకం లేని పనులను చేపిస్తున్నారని, సబ్ సెంటర్ డ్యూటీలు చేయాలని ఆశలను ఒత్తిడి చేస్తున్నారని సర్వేల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆశాలకు నెలనెల పారితోషకాలు రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సంధ్య, జమున, రమా, భారతి పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి

## బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త



పట్టణంలో పేరుకుపోయిన అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్య పనులను వెంటనే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. శనివారం నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కి నర్సంపేట పట్టణంలోని పలు వార్డులో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం అందించారు. పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనులు ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది, అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది కానీ కొన్ని ముఖ్యమైన కూడలి లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని నీళ్లు చెత్తాచెదారం మొత్తం కూడా రోడ్డు పైకి రావడం ద్వారా అక్కడ ఉండే ప్రజలకు మరియు బాటసారులకు చాలా ఇబ్బంది కరంగా మారుతుందన్నారు. అలాంటి ప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని, ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారడం జరిగిందన్నారు. అందుకుగాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయించి, మురికి కాలువలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చేయడం వలన చాలామంది ప్రజలు సీజనల్ వ్యాధులనుండి కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు బాల్నే జగన్, మల్యాల సాంబమూర్తి, నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగర్‌ను వెంటనే ఆపివేయాలి

నల్లబెల్లి, ఆగస్టు 23, ప్రభాత వార్త

ఆపరేషన్ కగర్ ను వెంటనే ఆపివేయాలని ఆదివాసీ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నేడు హనుమకొండలో అంబేద్కర్ భవన్లో ఆదివాసి సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారాన్ని చేపట్టినటువంటి మోడీ, అమిత్ షాల ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తూ ఆదివాసి ప్రజలని అడవి నుంచి తరిమివేయాలని కుట్రని పన్నుతున్నదని అందులో భాగంగానే వారికి



ఉన్నటువంటి హక్కులను పూర్తిగా కాలరాస్తూ అటవీ ప్రాంతాలలో లభ్యమవుతున్న సంపదలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని దీన్ని వ్యతిరేకిస్తున్నటువంటి ప్రజాస్వామిక వాదులను ప్రగతిశీల శక్తులను ఆదివాసి ప్రజలను అర్బన్ నక్సలైట్ల పేరుతోటి అరెస్టు చేసి ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని అందులో భాగంగానే 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలైట్ల సమస్య లేకుండా చేస్తానని కలలుగంటున్నారని ఇది సాధ్యం కాదు అని వ్యక్తులన్నీ నిర్మూలించవచ్చు కానీ భావజాలాన్ని ఎప్పటికీ నిర్మూలించలేరని ఈ దేశంలో పనిచేత దోపిడీ అసమానతలు ఉన్నంతకాలం విప్లవోద్యమం సజీవంగా ఉంటుందని అన్నారు. మరొకసారి కేంద్రంలో అధికారంలోకి రావడానికి అనేక రకాల గుట్టలు కుయుక్తులు పన్నుతున్నదని అందులో భాగంగానే దేశంలో ఓట్ల చోరీకి బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్నదని ఎలక్షన్ కమిషన్ను అడ్డుపెట్టుకొని అడ్డదారిన అధికారాన్ని చేపట్టిందని దుయ్యబట్టారు. దీనికి వ్యతిరేకంగా నేటి సమాజం ఉద్యమించకపోతే భవిష్యత్తు అంధకారమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఐలయ్య అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇట్టబోయిన రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కుమారస్వామి, సలుపాల రమేష్, సాంబయ్య, పొన్నాల రాజిరెడ్డి, రాంరెడ్డి, సాంబయ్య, రవి, శివ, ప్రగతిశీలమహిళా సంఘం పి ఓ డబ్ల్యు నాయకులు స్వరూప, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు స ఖి సెంటర్ వరంగల్ వారు మహిళల హక్కులు చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా లీగల్ కౌన్సిలర్ శోభారాణి మాట్లాడుతు, మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని ,మహిళలకు పిల్లలకు అందించే వివరించారు మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను ఏర్పాటు చేసే అన్నారు. అత్యావసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు హెల్ప్ లైన్ 181 అలాగే ఆపదలో ఉన్న పిల్లలు 1098 కి ఫోన్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సభ్యులు మహిళలు పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో సురవరంకు నివాళులు

**భూపాలపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం సిపిఐ, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజెపల్లి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ కొనియాడారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో సురవరం మృతికి సంతాపంగా సిపిఐ నాయకులు సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. అనంతరంవారు మాట్లాడుతూ 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి 1960 వచ్చేసరికి ఎఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా ఎదిగి 1966 లో ప్రతి సంఘ జాతీయ కార్యదర్శిగా పనిచేశారని 1972లో అఖిల భారత యువజన



సంఘం జాతీయ కార్యదర్శిగా పనిచేశారని వారు గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని వివరించారు. రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని తెలిపారు. వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళిలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ నాయకులు క్యాథరాజ్ సతీష్, మాతంగి రామచందర్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, నూకల చంద్రమౌళి, జి శ్రీనివాస్, నాయకులు గోలి లావణ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**రేగొండ, 23 ఆగస్టు ప్రభాతవార్త :**



మండలం లోని కొడవటంచ గ్రామంలో భక్తుల కష్టాలను తీర్చి కోరిన వరాలను ప్రసాదించే కొంగు బంగారంగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శనివారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర నారాయణ రావు పరిశీలించారు. ఆలయ గర్భగుడితో పాటు ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సదరు గుత్తేదారు, కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. అన్ని పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, నాయకులు బోగిరి రాజేష్, బోయిన వినోద్, లింగంపల్లి ప్రసాద్ రావు, పబ్బ శ్రీనివాస్, పబ్బ ఓదెలు, మల్లబోయిన రమేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి

**భూపాలపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**



భూపాలపల్లి సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దోర్నాల సారయ్య ,మడికొండ స్వామి, మడికొండ సుధాకర్ మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులవేతనాలు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు కావస్తున్న జీతాలు పెంచకపోవడం బాధా కరమన్నారు. జీవో నెంబర్ 22 కు గత ప్రభుత్వం గేజిట్ చేయకుండా వదిలేసిందన్నారు. సెప్టెంబర్ 5 న హైదరాబాదులోని ప్రజా భవన్ ముందు జరిగే కార్యక్రమంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు పాల్గొని మద్దతుగా మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎమ్మెల్యే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లానని వేతనాల పెంపుకై తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం పట్ల ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేతనాల పెంపుకై జరిగేపోరాటాలలో కార్మిక సంఘాలు కలిసి రావాలని కోరారు. సింగరేణి అధికారులు ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యంలో సింగరేణి అధికారులు మాత్రం కాంట్రాక్ట్ కార్మికులు ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 5 చలో ప్రజా భవన్ కి తరలిరావాలని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మడికొండ నాగరాజు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**తపస్ అధ్యక్షుడు రఘుపతి**

**చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



సి పీ ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని తపస్ మండల అధ్యక్షుడు కానుగుల రఘుపతి, ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పాత పెన్షన్ ను ప్రభుత్వం ఆగస్టు 23న రద్దు చేసిన సందర్భాన్ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా, మండల నాయకులు శ్రీరాం రఘుపతి, సతీష్, బుర్రసదయ్య, మనోహర్, మహేందర్, మధు, ప్రవీణ్, శ్రీకాంత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో గొల్ల కురుమలు

**చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



సమస్యల పరిష్కారం కోసం జిల్లా జెడి కార్యాలయం ముట్టడికి బయలుదేరుతున్న గొల్ల కురుమలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గొరె అనిల్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో గొర్ల మేకలకు నట్టల మందును ఉచితంగా పంపిణీ చేయాలని, జీవో నెంబర్ 559, 10 16 ప్రకారం ప్రభుత్వం భూములను కేటాయించి, సొసైటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గొర్ల కాపరులకు రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా, గుడ్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ, నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మర్రి నరేష్ యాదవ్, సంఘం అధ్యక్షుడు గుడారి రవి, యూత్ అధ్యక్షుడు వేముల హరీష్ యాదవ్, నాయకులు కట్టకోళ్ల రాజు, కోశాధికారి యాదండ్ల మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు. అనంతరం పోలీసులు వ్యక్తిగత పోచీకత్తుపై వారిని విడుదల చేశారు.

## ప్రెస్ క్లబ్ నాయకుడిని పరామర్శించిన ప్రెస్ మిత్రులు

**చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

చిట్యాల ప్రెస్ క్లబ్ కోశాధికారి బుర్ర చక్రపాణి, హోంగార్డు బుర్ర దేవేందర్ లను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. ఆంధ్రప్రభ విలేకరి తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో చెందాడు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రభ విలేకరి బుర్ర చక్రపాణి, అతని సోదరుడు బుర్ర దేవేందర్ , వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడు రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు గజనాల మహేందర్, ఆకుల హరీష్, గుర్రం చందు, చింతకింది శ్రీనివాస్, చింతల మహేందర్, సామల ధనంజయ, కోడెల సదానందం, గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**రేగొండ ఆగస్టు 23 ప్రభాతవార్త :**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మండలంలోని గూడపల్లి గ్రామానికి చెందిన సిరికొండ అమృత రావు అనారోగ్యంతో మృతిచెదగా శనివారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయన సంపత్ రావు, మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటు రక్షించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, ఎంఈఓ కో దపాక రఘుపతి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కాలుష్య నివారణ కోసం మొక్కలను నాటి పెంచాలని, అది భావితర్వాల కాపాడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, నీలిమారెడ్డి, కల్పన, విజయలక్ష్మి, ఉస్మాన్ అలీ, సాంబారు రామనారాయణ, సుజాత, శ్రీనివాస్, శంకర్, ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి, మోనిక, బుజ్జమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు23,ప్రభాతవార్త:**



తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ సంయుక్తంగా అంగన్వాడి టీచర్లకు స్థానిక లయన్స్‌క్లబ్ భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ తన గర్భస్త శిశువుకు హెచ్ఐవి, సిఫిలిస్ సొకకుండా ఉండాలంటే గర్భం దాల్చగానే ఒకసారి, 7నుండి 8నెలల గర్భకాలంలో మరోసారి తప్పకుండా హెచ్ఐవి, సిఫిలిస్ పరీక్షలు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలను అంగన్వాడి కేంద్రంలో తప్పనిసరిగా నమోదుచేసి వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడం, హెచ్ఐవి సొకిన తల్లి నుండి బిడ్డకు ప్రసవ సమయంలో, పాలు పట్టే సమయంలో హెచ్.ఐవి రాకుండా నిరోదించుటకు గర్భిణీగా ఉన్నప్పటి నుండి యాంటీ రెట్రోవైరల్ మందులు వాడడం వలన పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా కాపాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారిచే జారీచేయబడిన శుభవార్త కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారి విజయ్‌కుమార్, డాక్టర్ సారంగం, ప్రసాద్, లోక్య, జ్యోతి, సారయ్య, రమేష్, అంగన్వాడి సూపర్‌వైజర్స్, టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎరువుల కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**బయ్యారం,ఆగస్టు23,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల సరఫరాలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల కొరతకు ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా కనీసం ఎరువుల బస్తాలు అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో 266కు దొరకాల్సిన యూరియా బస్తా ఇప్పుడు 425కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులకు ఇబ్బంది కలుగుతున్న విషయంపై ప్రభుత్వం వెంటనే దృష్టిసారించాలని అన్నారు. నానో యూరియా సెల్స్ నమ్ముకొని గులికల యూరియా ఇండెంట్ కేంద్రానికి పెట్టకుండా ఆలస్యం చేసి యూరియా కొరతకు కేంద్రమే కారణమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిపై ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీపై అవాక్కులు, చెవాక్కులు పెలుతున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. 6గ్యారెంటీల పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ చెక్కులతో పాటు లబ్ధిదారులకు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడికి పోయిందని పెంచుతామన్న ఆసరా పెన్షన్‌లు ఎటుపోయాయని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో రైతులు, యువత తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

## సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

**గార్ల,ఆగస్టు23,ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకునిగా మొదలైన రాజకీయ ప్రస్థానం నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేశారన్నారు. వారు పార్టీ పటిష్టత కోసం తుదిశ్వాస వరకు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయిన మీ ఆశయ సాధన అజరామరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పొతుల నర్సింహరావు, జనార్ధన్, భీముడు, సక్రు, సదారంజన్, రాంబాబు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు23,ప్రభాతవార్త:**




వినాయక చవితి, మిలాద్-ఉన్-నబి సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు అన్నారు. శనివారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ రాబోయే పండుగల నేపథ్యంలో తమతమ ప్రాంతాల్లో పోలీసులకు పూర్తిసహకారం అందించాలన్నారు. మతసామరస్యాన్ని బలోపతం చేయడానికి కృషిచేయాలన్నారు. పోలీస్, సమాజ సంబందాలను నిర్మించడానికి, ఉద్రిక్తతలను తగ్గించడంలో, సంఘర్షణలను నివారించడంలో కమిటీ గతంలో చేసిన సహకారాన్ని గుర్తుచేశారు. శాంతి, పరస్పర గౌరవం కోసం జిల్లా ఖ్యాతిని కాపాడటానికి మీ సేవలు ముఖ్యమైనవని అన్నారు. కమిటీ ప్రతినిధులు పోలీసులకు తమ సంపూర్ణ మద్ధతు తెలిపారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో సహాయం చేస్తామని ఐక్యతభావం కలిగి ఉంటామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సైలు శివ, అశోక్, అలీం హుస్సెన్, సూరయ్య, మౌనిక, 30మంది పిసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక నోడల్ అధికారిగా రాజ్‌కుమార్ జాదవ్

**బయ్యారం,ఆగస్టు23,ప్రభాతవార్త:**



బయ్యారం మండల ప్రత్యేక నోడల్ అధికారిగా రాజ్‌కుమార్‌జాదవ్ నియామకం అయ్యారు. బయ్యారం, ముల్కనూరు, గార్ల, గంగారం, గంధంపల్లి, కొత్తగూడ, గూడూరు, అయోధ్యపురం, కోమట్లగూడెం, తీగలవేణి ఆసుపత్రుల పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల అమలుకు, వర్షాభావ పరిస్థితుల్లో విషజ్వరాలు, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పరిశీలన తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగానే వ్యాదుల నివారణ చర్యలకు సంబందిత అంశాల పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏజెన్సీ గిరిజన ప్రాంత ప్రజలకు సీజనల్ వ్యాదులు రాకుండా మెరుగైన వైద్యసేవలు అందించడానికి సిద్దంగా వైద్యులు సిద్ధంగా ఉండాలన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు23,ప్రభాతవార్త:**

పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూషన్ సెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాయలంలో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులు బోజన విరామ సమయంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ లింగాల కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ వద్దు, ఓన్లీ ఓపిఎస్ అని నినదించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు అనిల్‌కుమార్, భరత్‌చంద్ర, శ్రీదేవి, లత, సింగు రమేష్, యుగంధర్, జ్యోతి, రూప, లక్ష్మి, సౌమ్య, మౌనిక, శిరీష, రమ్య, భరత్, సూర్యకుమారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## పెన్షన్ బిక్ష కాదు మా హక్కు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు23,ప్రభాతవార్త:**



పాత పెన్షన్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉద్యోగులు నిరసన చెపట్టారు. ఈ సందర్భంగా ముబీన్ అహ్మద్, ఆవునూరి రవిలు మాట్లాడుతూ పెన్షన్ బిక్ష కాదు మా హక్కు అని అన్నారు. ఉద్యోగులు కొత్త ప్రభుత్వాన్ని నమ్ముకొని ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర పూర్తి అయినా ఆ ఊసె ఎత్తడంలేదని విమర్శించారు. జీవో నెంబర్ 28ని రద్దుపరుస్తూ ఉద్యోగులతో ఎలాంటి సంప్రదింపులు జరుపకుండా ఉద్యోగ ఉపాద్యాయులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన మహమ్మారిని తొలగించి ఉద్యోగుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. గోపు లక్ష్మికాంత్, బానోత్ రవీందర్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, అనిల్‌కుమార్, జితేందర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, వీరునాయక్, చైతన్యప్రియ, బిక్షపతి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**గార్ల,ఆగస్టు23,ప్రభాతవార్త:**

గార్ల పట్టణంలోని బెస్తబజార్‌కు చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాదం సురేందర్ మరణించగా శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సురేందర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట సొసైటి చైర్మన్ దుర్గాప్రసాద్, వెంకట్‌రెడ్డి, ధనియాకుల రామారావు, తాళ్లపెల్లి కృష్ణగౌడ్, జాటోతు ఝాన్సీ లక్ష్మి, భూక్య నాగేశ్వరరావు, హాతిరాం, కిషన్, నర్సయ్య, శ్రీను, యాకుబ్, పాషా, కుమార్, వీరస్వామి, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## వినియోగదారుల సదస్సుతో మేలు

నర్సింహులపేట ఆగస్టు 23, ప్రభాత వార్త



ఎన్నో సంవత్సరాల నుండి పేరకపోయిన విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ వినియోగదారుల సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ వేణుగోపాల చారి అన్నారు శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ కేంద్రంలో ఏర్పాటుచేసిన విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ పరిష్కార వేదిక సమావేశానికి ముఖ్య అతిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ నరసింహుల పేట చిన్న గూడూరు మరిపెడ మండలాలకు సంబంధించిన ఈ లోకల్ కోర్టు ద్వారా ఎన్నో సమస్యలు పరిష్కరించబడుతున్నాయన్నారు నేడు దీనిలో భాగంగా మొత్తం 12 ఫిర్యాదు రావడం జరిగిందని ఇట్టి ఫిర్యాదులను తొందరగా పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డి ఈ రవికుమార్ ఏడి లోకనాథ్ రెడ్డి ఏఈ పాండు నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలను అస్థిర పరచడానికే సవరణ బిల్లు

**సిపిఎం జి.నాగయ్య.**

తొర్రూరు ఆగస్టు 23 ప్రభాత వార్త



ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల సంక్షేమం సుపరి పాలన పేరుతో 130వ, సవరణ బిల్లును తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శనివారం పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో 2 రోజుల పాటు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ల తో కలిసి సమావేశంలో వారు మాట్లాడుతూ.భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు, నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చింది తప్ప,అవినీతిని అంతమొందించడానికి కాదని విమర్శించారు.పెట్టుబడి దారుల అండతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కర్రె గుట్టలో విలువైన ఖనిజాలను కార్పోరేట్ సంస్థలకు దాచి పెట్టడానికే ఆదివాసులకు అండగా ఉండి పోరాడుతున్న మావోయిస్టు లను లక్ష్యం గా చేసుకుని బూటకపు ఎన్ కౌంటర్ లతో వందలాదిమంది ని చంపారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి పక్ష పార్టీ లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోని దేశ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికార ముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మోనం పాటించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, మమత, కొమ్మన బోయిన యాకయ్య, సాయి మల్లు, దర్గయ్య, యాకయ్య, జితేందర్ రెడ్డి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, సోమయ్య, శైలజ, శంకర్, తిమ్మిడి రవి తదితరులున్నారు.

## మహిళలపై దాడులు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

బచ్చన్నపేట, ఆగష్టు 23 ప్రభాతవార్త :

మహిళలపై జరుగుతున్న దాడులను హత్యలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐద్వా జనగామ జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అన్నారు. ఐద్వా బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం స్థానిక కార్యాలయంలో భాషెట్టిశోభ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో విఫలమయ్యాయన్నారు. మహిళలపై చిన్నారులపై దాడులకు హత్యలకు అత్యాచారాలకు కారణమైన వెబ్ సిరీస్ బ్యాన్ చేయాలని, ఏరులై పారుతున్న యువతను నిర్వీర్యం చేసే గంజాయి, మద్యాన్ని నియంత్రించాలని, మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి మానేపల్లి నిర్మల,

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని నిరసన

బచ్చన్నపేట, ఆగష్టు 23 ప్రభాతవార్త :




బచ్చన్నపేట మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి దండుగుల మురళీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తావద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక ఉన్నత చదువుల కొరకు విద్యార్థులు జిల్లా కేంద్రాలకు వెళ్లి చదువుకుంటున్నారని, సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని సాగిస్తుందని హెచ్చరించారు. అరవింద్, అఖిల్, శ్రీధర్, కమల్, రాకేష్, అరవింద్, సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణ చివరి శనివారం వేడుకలు

రఘునాథపల్లి, ఆగష్టు 23 ప్రభాతవార్త :



శ్రావణమాసం చివరి శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో కుంకుమ పూజలు ప్రత్యేక అర్చనలు చేశారు. అమావాస్య పురస్కరించుకొని ప్రతీనెల కూరెళ్ల రంగయ్య-వెంకటమ్మల స్మారకార్థం వారి కుమారుడు ఆలయం కమిటీ చైర్మన్ కూరెళ్ళపెద్ద ఉపేందర్ గుప్తా-రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్న వితరణ ఏర్పాటు చేశారు. రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్‌యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. హనుమాన్ విగ్రహానికి చెందనం శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని శ్రీ మహాదేవస్వామి ఆలయంలోని ఆంజనేయస్వామికి మాజీఎంపీపీ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేసి హనుమాన్ విగ్రహానికి చెందనం సమర్పించారు. కూరెల్లి వేదకుమార్, వినయ్ కుమార్, చింతకింది కృష్ణమూర్తి, కందుల అనిల్‌కుమార్, లెగిసెట్టి లింగయ్య, సాయిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, గందే శ్రవణ్ మంజుల, మాలయాకయ్య, డాక్టర్ శ్రీనివాస్ మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల్లో దేవాదులకాలువ మరమ్మత్తులు చేయించాలి

బచ్చన్నపేట, ఆగష్టు 23 ప్రభాతవార్త :



ఉపాధిహామీ పనులలో దేవాదుల కాలువ మరమ్మత్తులు చేయించాలని సర్పంచులఫోరం మాజీ మండలఅధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఉన్న గ్రామాలలో దేవాదుల కాలువల మరమ్మత్తుల నిమిత్తం ఆయా గ్రామాలకు సంబంధించిన ఉపాధిహామీల కూలీలద్వారా పూడిక తీయడంతో పాటు మరమ్మత్తులు చేస్తూ దేవాదులకాల్వకు ఇరువైపులా రహదారి ఏర్పాటు చేసినట్టు అవుతుందని, అంతేకాకుండా ఉపాధిహామీ కూలీలకు పనిదినాలు కల్పించిన వారిమవుతావని వారు తెలిపారు. ఉపాధికూలీల ద్వారా దేవాదులకాలువ శుభ్రం చేయడంవలన ఉపాధిలకు ఉపాధి కూలీలకు ఉపాధి ఆయా గ్రామాలకు దేవాదుల కాలువ ద్వారా నీరు సరఫరా అవుతుందని, తద్వారా ఉపాధి కూలీలతో పాటు రైతులకు న్యాయం జరుగుతుందని వారు కోరారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని కోరారు.

# తొర్రూరు వార్త

## డిగ్రీ కాలేజీ,బాలికల హాస్టల్ ను ఏర్పాటుచేయాలి

నెల్లికుదురు,ఆగష్టు23,ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ,బాలికల హాస్టల్ ను ఏర్పాటుచేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి, బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి పోరుగర్జన మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా నెల్లికుదురు మండల కేంద్రంలో వందలాది మంది విద్యార్థులతో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారీ ర్యాలీ నిర్వహించిన, అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు దాంతోపాటు మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేవని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లాగే విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ మరియు అంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్, శృతి ,మహేష్ ,ఆకాష్ ,అజీజ్ సమీర్, కొడవండ్ల ఉదయ్, పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లపొదలను తొలగించిన జిపి సిబ్బంది

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగష్టు 23

వార్త దినపత్రికలో ప్రచురించిన చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు వార్త కథనంపై స్పందించి గ్రామపంచాయతీ సిబ్బంది శనివారం రోజు యాదవ బజారులోని కరెంటు స్తంభం వద్ద ఉన్న చెట్ల పొదలను తొలగించి శుభ్రపరిచారు దీంతో యాదవ బజారులో విద్యుత్ అంతరాయానికి అడ్డంకి తొలగినట్లు అయిందని కాలనీవాసులతోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## డీలర్స్, ఆగ్రోస్, రైతు సేవా కేంద్రాల నిర్వాహలతో సమావేశం : ఏవో

నెల్లికుదురు, ఆగష్టు 23,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రైతు వేదిక లో శనివారం మండల టాస్ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో మండలం లో నీ ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్స్, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు డీలర్స్ మరియు పాక్స్ దినివీ ల కి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశం లో మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ ఫెర్టిలైజర్ డీలర్స్ యూరియా స్టాక్ వచ్చినే వెంటనే మండల వ్యవసాయ అధికారి కి సమాచారం ఇవ్వాలని సంబంధిత క్లస్టర్ ఏఈవో ద్వారా టోకెన్లు ఇచ్చిన రైతుల కి మాత్రమే యూరియా బస్తాలు ఇవ్వాలని అదేవిధంగా యూరియా అధిక ధరకు అమ్మిన కృతిమ కొరత సృష్టించినా ఆ సంబంధిత డీలర్స్ యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా చర్యలు తప్పవని చూపించారు అదేవిందగా రైతులు కి నానో యూరియా మీద అవగాహన కల్పించి రైతులు నానో యూరియా వాడే విధంగా ప్రోత్సహించాలని చూచించారు..తహసీల్దార్ చి. నరేష్ గారు మాట్లాడుతూ డీలర్స్ స్టాక్ రిజిస్టరు మరియు స్టాక్ బోర్డు లను ప్రతిరోజూ అప్డేట్ చేయాలని అదేవిందగా ఎరువులు తీసుకున్న రైతులకు తప్పని సరి బిల్లును ఇవ్వాలని సూచించారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయాలి

*కేసముద్రం ఆగస్టు 23 ప్రభాతవార్త*

కేసముద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, కల్వల జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సందర్శించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైన వృత్తి అని ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ డైట్ మెనూ ద్వారా అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాసంస్థలలో పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా



సామర్థ్యాలను గుర్తించాలన్నారు.మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.మండలాల ప్రత్యేక అధికారులు యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని కోరారు. ఆయన వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

సిపిఎస్ విధాన అమలును వ్యతిరేకిస్తూ మండలానికి చెందిన సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భోజన విరామ సమయంలో ఆయా పాఠశాలలు, కార్యాలయాల్లో ఉద్యోగచ, ఉపాధ్యాయులు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎస్ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సానబోయిన రవిచంద్ర మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుండి అమలవుతున్న సిపిఎస్ విధానం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత రద్దవుతందని ఆశపడ్డ ఉపాధ్యాయ ఉద్యోగులకు నిరాశే ఎదురయిందని, ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన విధంగానే తెలంగాణా రాష్ట్రంలో కూడా సిపిఎస్ విధానాన్నే అమలు చేయాలని ఆనాటి ప్రభుత్వం ఆగస్టు 23, 2014లో ఏకపక్ష నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమాన్ని



ధృష్టిలో ఉంచుకోకుండా వ్యవహరిస్తూ జిఓ నం. 28ని విడుదల చేసిందని, అందుకే అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 23ను మరో మోసపోయిన దినంగా (బ్లాక్ డే) పాటిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగానే శనివారం కూడా మండలానికి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, లక్షపతి, సదాశివ, శ్రీధర్, హరిశంకర్, రమేష్, రాము, కృష్ణమూర్తి, సంధ్యారాణి, ప్రమీల, రాముడు, రాజు, సురేందర్‌రావు, బాలు, భిక్షపతి పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం అదుపుతప్పి గాయాలు

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

రోడ్డుపై ఉన్న పశువులను తప్పించబోయి ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో దానిపై ప్రయాణిస్తున్న మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండాకు చెందిన గుగులోతు బాలు గాయపడ్డాడు. యూరియా కొరకు లైన్‌లో నిలబడేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని బాలు తెలిపాడు. పిఎసిఎస్‌లో శనివారం ఉదయం యూరియా పంపిణి జరుగుతుందని తెలిసి శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తమ తండావాసులు నలుగురితో కలిసి రెండు ద్విచక్రవాహనాలపై వెళుతున్న క్రమంలో తొలుత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కుక్కల గుంపును తప్పించుకొని వెళుతుండగా మార్గమధ్యంలో రోడ్డుపై పడుకొని ఉన్న పశువులను తప్పించే క్రమంలో తమ ద్విచక్రవాహనం కింద పడిందని, ఈ సంఘటనలో తన చేతికి గాయాలయ్యాయని, కింద పడిపోయిన తనను తొలుత గూడూరు ఆసుపత్రికి, ఆ తర్వాత మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని బాలు తెలిపాడు.

# అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన కాజీపేట మైనారిటీ స్కూల్ విద్యార్థి.

*ఆగస్టు 23, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్*

:హనుమకొండ జేఎన్ఎస్ లో 22.08.2025 రోజున జరిగినటువంటి డిస్టిక్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన కాజీపేట మైనారిటీ స్కూల్ (బాయ్స్ 1)కి చెందిన విద్యార్థి వరుణ్ షార్ట్ పుత్రో లో సిల్వర్ మెడల్ సాధించాడు అని!! స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మైనార్టీ స్కూల్ కి సంబంధించిన వరుణ్ విద్యార్థి అండర్ 16 ఏజ్ కేటగిరీ విభాగంలో షార్ట్ పుత్రోలో సిల్వర్ మెడల్ సాధించడం మైనార్టీ స్కూల్ కి గర్వకారణం అని అన్నారు. మెడల్ సాధించిన విద్యార్థి వరుణ్ ని స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు, పిఇటి డాక్టర్.ఎస్. సోమనర్సయ్య, స్కూల్ ఉపాధ్యాయులందరూ అభినందించారు



# ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో మేడారం జాతర సమీక్ష సమావేశం

*ఆగస్టు 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:మేడారం జాతర పై శనివారం వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. కరీంనగర్ జోన్ ఈడి పి. సోలమన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో కరీంనగర్ జోన్ లోని రీజినల్ మేనేజర్లతో మేడారం2026 సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఈడి సోలమన్ రాజు మాట్లాడుతూ రీజినల్ వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది .మేడారం జాతర2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జాతర జరగనుందని జాతరకోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు ప్రయాణికుల కొరకు చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపవలసిన బస్సులకు సంబంధించిన ఏర్పాట్లు మరియు సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. అధికారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం గురించి ప్రయాణిక్కులదరికీ తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. విజయభాను ,వరంగల్ రీజనల్ మేనేజర్, బి. రాజు ,కరీంనగర్ రీజనల్ మేనేజర్, భవాని ప్రసాద్ అదిలాబాద్ రీజనల్ మేనేజర్ , ఏ. సరిరాం నాయక్, ఖమ్మం రీజనల్ మేనేజర్, వరంగల్ డిప్యూటీ మేనేజర్ (ఓ) కేశరాజు భాను కిరణ్, వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఎం) పి. మహేష్ , ఏ. రవీందర్, ఏవో, బి.ఆర్. సింగ్ ఈఈ, భూపతిరెడ్డి, డిప్యూటీ ఆర్ ఎం ( ఓ) కరీంనగర్, మధుసూదన్, డిప్యూటీ ఆర్ ఎం (ఓ) నిజామాబాద్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచంద్ర, వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, మహబూబాబాద్ డిపో మేనేజర్ శివకుమార్, పరకాల డిపో మేనేజర్ రాం ప్రసాద్ ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, జనగామ ఎ్న.ఎఫ్ జి. రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలి

*గంగారం ఆగస్టు 23 ప్రభాతవా*



గంగారం మండల కేంద్రము లో ఎజి హెచ్ ఏస్ గంగారం లో యూఎస్ పి సి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారుఈ సందర్భంగా ఆట గౌరవ అధ్యక్షుడు సువర్ణపక పాపారావు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని,317 జీఓ ను,రద్దు చేసి ప్రస్తుతం పదోన్నతులో ఉన్న ఎస్ సి,ఎస్ టి,ఉపాధ్యాయులకు అడక్వసి సవరణ చేసి ఎస్ సి కి 15 శాతం, ఎస్ టి కి 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిరసన తెలుపుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో డిటీఎఫ యూటీఎఫ్, ఎ టి ఎఫ్, , టీటీ ఎఫ సంఘాల నాయకులు ముడిగ రామచందర్,చుంచ మహెందర్,చుంచ శ్రీనివాస్ బి. లలితాదేవి,బి సుజాత,ఇ క్రిష్ణయ్యా,పి వెంకటలక్షి మ్ర,యాకలక్షి మ్ర,యాప ప్రశాంత్, కల్తీ రమేష్, స్వామి, బండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

*కేసముద్రం ఆగస్టు 23ప్రభాతవా*

మాజి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ కేసముద్రం మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులు గా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచని, కమ్యూనిస్ట్ పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయిందని వారి ఆశయ సాధనకై ప్రతి కమ్యూనిస్ట్ పాటుపడాలని చొప్పరి శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, శీరీ ఇమామ్ అలీ, మడత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలనికొత్తగూడ ఆగస్టు 23 ప్రభాత వాస్థానిక మండల కేంద్రంలో ని ప్రాథమికోన్నత పాఠశాల లో ఉపాధ్యాయ బృందం లంచ్ విరామ సమయంలో సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని శనివారం నిరసన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 28 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని వర్తింపజేసింది. ఈ జీవోను వెంటనే రద్దుచేసి ఉపాధ్యాయ ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, మరియు 30 సంవత్సరాలకు పైగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించే ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లలిత గారు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు తీగల రమేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు సరస్వతి టీ సి పి ఎస్ ఈ యు బాధ్యులు నామాల మోహన్, ఉపాధ్యాయులు కల్తీ రాధిక, ఆలూరు శంకర్, కేశినేని భరత్ పాల్గొన్నారు.

# నివాళులర్పించిన సమ్మయ్య గౌడ్

*కేసముద్రం,ఆగస్టు 23 ప్రభాతవార్త*



కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మర ణించగా ఆయన పార్థివ దేహాన్ని గోపా డివిజన్ చిలువేరు సమ్మ య్య గౌడ్ సందర్శించి నిఎ ాళుల ార్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ పాల్గొన్నారు.

# సమన్వయ లోపంతోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు

**-విద్యార్థులు ఇబ్బందులు పడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**-ఇక ముందు హెచ్చరికలుండవు..సస్పెండ్ చేయడమే ఉంటుంది**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



విద్యార్థుల సంక్షేమంలోసిబ్బంది సమన్వయం, విబేధాలు కారణంగా విద్యార్థుల ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారుశనివారం క్యాంపు కార్యాలయం నుండి సంక్షేమ వసతి గృహాలలో ఆహారం, తాగునీటి నాణ్యత, సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై క్లస్టర్ అధికారులు, హాస్టల్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కెజిబివి సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్. మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి నాణ్యమైన భోజనం, విద్యను అందిస్తుంటే కొంత మంది ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయ లోపం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముందు హెచ్చరికలు ఉండవని, సస్పెండ్ చేయడమే ఉంటుందని, నిరక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలో నూతన ఆహార మెనూను సైతం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. వసతి గృహాల్లో ఆహారం, సౌకర్యాలు కల్పన పర్యవేక్షణకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, సోమవారం నుండి క్లస్టర్, పోలీస్ అధికారులు ప్రతి హాస్టల్ తనిఖీ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని విధుల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లి తండ్రులకు దూరంగా హాస్టళ్లలో ఉంటూ విద్యార్థులు చదువుకుంటున్నారని వారిని మంచిగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పర్యవేక్షణకు నియమించిన క్లస్టర్, ప్రత్యేక, పోలీసు అధికారులు సంయుక్తంగా ప్రతి సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన, వంటగది, సామాన్లు భద్రపరచు స్టోర్ రూము, కూరగాయలు, పాలు, ఇతర సామాగ్రిని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకోవాలని ఏదేని సమస్య ఉంటే ఉపాధ్యాయులతో మాట్లాడి సమన్వయ లోపాలను గుర్తించాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజనం పరిశీలించాలనీమండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు పడే అర్బన్ రెసిడెన్షియల్, కెజిబివి కొరికిషాల ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు పడాల అశోక్ కుమార్, ఎల్. విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, డిఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, అన్ని సంక్షేమ హాస్టళ్ల ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల సంక్షేమ శాఖల అధికారులు, కో-ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఓలు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



గ్రామీణా ప్రాంతాల యువతకు, మహిళలకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జనగామలోని ధర్మకంచ మినీస్టేడియంలో శనివారం ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామోత్సవం కార్యక్రమం గ్రామీణప్రాంతాలలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు అలాగే యువత, మహిళల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి, వారి జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి మంచి ప్రయత్నమన్నారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రోబాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి ఆ తర్వాత జాతీయస్థాయిలోకూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ పోటీలలో గ్రామీణ ప్రాంతాల నుండి 41వాలీబాల్ జట్లు, 20త్రో బాల్‌జట్లు, సుమారు 400మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి, ఇంటర్నేషనల్ పారా త్రోబాల్‌ప్లేయర్ కృష్ణవేణి, ఈషా ఫౌండేషన్ నుండి స్వామి పులక వ్యాయామ ఉపాధ్యాయులు, ఈశా ఫౌండేషన్ నుండి వాలెంటర్స్ పాల్గొన్నారు.



# వసతిగృహాల్లో మెనూను పక్కాగా అమలు చేయాలి

**-ప్రభుత్వ వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ప్రభుత్వ వసతిగృహాల్లో మెనూను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఫార్మసీ కాలేజి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల మేదస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజిని ఉపయోగించి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులు భావి భారత పౌరులుగా తయారవడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. పిల్లలకు రుచికరమైన ఆహారం అందించాలని తద్వారా వారు చదువుపై దృష్టి పెడుతారని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మెదస్సును వెలికితీసి వారిని ప్రతి సబ్జెక్టు వారిగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు. మద్యాహ్నా భోజనం సిద్ధం చేసే సిబ్బంది జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమంతో పాటు అన్ని వసతిగృహాలను సందర్శించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఎసిబి వలలో చిక్కిన డోర్నకల్ సిఐ

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులు కాసులకు కక్కుర్తి పడి ఖాకిలకే మచ్చ తెస్తున్నారు. ఇటీవల సూర్యాపేట డిఎస్పి ఉదాంతం మరువక ముందే మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎసిబికి పట్టుపడ్డాడు. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ మండలంలోని బేతోలు గ్రామానికి చెందిన అక్రమ వ్యాపారి వద్ద కేసు విషయంలో రూ.50వేలు డిమాండ్ చేశారు. దీంతో సదరు వ్యాపారి రూ.30వేలు ఇస్తామని చెప్పి ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో శనివారం సిఐ ఇంట్లో నగదు ఇస్తుండగా కానిస్టేబుల్‌తో సహా సిఐని ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు సిఐ ఇంట్లో ఏసిబి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. రాష్ట్రంలో వరుస ఎసిబి దాడులతో అన్నిశాఖల్లో వణుకుపుడుతుంది. ఏ శాఖలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంతో ఉంటున్నారు. ఆయా శాఖల్లో కొంతమంది అవినీతి పరులు ఆ శాఖకే మచ్చతెస్తున్నారు. రాష్ట్రంలో పోలీస్‌శాఖలో వరుసగా పట్టుబడుతుండడంతో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్‌శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మైనర్ బాలుడి పట్ల అఘాయిత్యానికి ఫోక్సో వర్తిస్తుంది

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మైనర్ బాలునిపై లైంగిక అఘాయిత్యం జరిగినా అది ఫోక్సో చట్టం కిందక వస్తుందని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అధికారుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాధారణంగా మైనర్ బాలికపై లైంగిక అఘాయిత్యం జరిగితే ఫోక్సో చట్టం వర్తిస్తుందనే అపోహ సమాజంలో ఉందని, 18 సంవత్సరాల లోపు వయసున్న బాలబాలికల పట్ల జరిగిన లైంగిక నేరం కూడా ఫోక్సోచట్టం కిందకు వస్తుందన్నారు. పిల్లలకు సంబందించి ప్రభుత్వం ఏ చట్టం చేసినా బాలలందరూ మంచి వాతావరణంలో పెరగాలనేదే వాటి ఉద్దేశ్యం అన్నారు. బాలల పట్ల లైంగిక లైంగిక నేరం జరిగినట్లు తెలిసినప్పటికీ పోలీసులకు పిర్యాదు చేయని వ్యక్తి కూడా ఈ చట్టం ప్రకారం శిక్షార్హుడే అన్నారు. ఫోక్సో కేసుల్లో బాధితులకు చట్టం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు బాధిత నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. సీనియర్ సివిల్ జడ్జి శాలిని మాట్లాడుతూ ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కూడా వివిధ రకాల చట్టాలపై లఘు చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటయ్య, బాలల సంక్షేమ మండలి అధ్యక్షురాలు నాగవాణి, సభ్యులు అశోక్, బాలల సంరక్షణ అధికారి నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలను పూజించండి

జనగామ టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త :



ఈనెల 27న బుధవారం రోజున జరుగు వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలు మట్టిగణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడంవలన పర్యావరణం కాలుష్యం కాకుండా వుంటుందని, మట్టి గణపతుల నిమజ్జనం వలన నీటి కాలుష్యాన్ని కూడా అరికట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బిసి సంక్షేమశాఖ అధికారులు మట్టి గణపతులను తయారుచేసే కుమ్మరి, శాలివాహన కులములవారికి తగిన ప్రోత్సాహము ఆర్ధిక తోడ్పాటు అందించాలన్నారు. మునిసిపల్ కమీషనర్‌లు, జిల్లా కాలుష్య నియంత్రణశాఖ అధికారులు కుమ్మరి, శాలివాహనులచే తయారు చేయబడిన మట్టి గణపతి విగ్రహాలను ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రతిష్టించే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు.

## పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

జనగామ రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :



విద్యార్థినిలకు పోక్సో చట్టంతోపాటు బాల్యవివాహ నివారణచట్టాలపై జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అవగాహన కల్పించారు. శనివారం జనగామ మండలం చౌడారం గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థినులకు శనివారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ వారు పోక్సో చట్టం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి వివరిస్తూ లైంగిక దాడి, అసభ్య పదజాలం వాడటం, అనుసరించటం లాంటివి జరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. అలాంటివి జరిగినప్పుడు ఎలాంటి శిక్ష విధించటం జరుగుతుందని కూడ వివరించారు. అదేవిధంగా విద్యార్థినులకు పోక్సో చట్టంతోపాటు బాల్యవివాహ నివారణ చట్టం గురించి కూడ అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలెంటీర్స్ శేఖర్, జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాల తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దూపం రాణి ఉపాధ్యాయినీలు కె.శ్రీలత, జి.స్వప్న, జి.సుచిత, కె.భాగ్యలక్ష్మి, యస్.భాగ్యలక్ష్మి, రజిని, ఎం.శ్రీలత ఉపాధ్యాయినీల బృందంతోపాటు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం కోరుతూ నిరసన

తరిగొప్పుల, ఆగష్టు 23 ప్రభాతవార్త :



సిపిఎస్ కంటే పాత పెన్షన్ విధానమే ఉద్యోగులకు భద్రత ఇస్తుందని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పియంశ్రీ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపిన అనంతరం ఎంఆర్ఓ మొగుళ్ల మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ అమల్లోకి వచ్చిన ఆగస్టు 23ని చీకటి రోజుగా పరిగణించి, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగిందని, ఉద్యోగులు తమ జీపీఎఫ్ లో దాచుకున్న డబ్బులో 100కాకుండా 60మాత్రమే తిరిగి ఇచ్చే సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఎన్నికల హామీలో ఇచ్చిన పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మధుసూదన్ రెడ్డి, టిపియుఎస్ మండల శాఖ అధ్యక్షులు గునిగంటి యాదగిరి, కార్యదర్శి తాటికొండ పెద్దన్న, బత్తుల నరేందర్, షాగకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

మహముత్తారం, ఆగష్టు 23, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శలో పుల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.



## లీగల్ ఎయిడ్ క్లీనిక్ సేవలను వినియోగించుకోవాలి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను శనివారం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ లీగల్ ఎయిడ్ క్లీనిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శాలిని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లీనిక్ మత్తుపదార్థాలు, డ్రగ్స్, గంజాయి, ఆల్కహాల్ మొదలైన వాటికి అలవాటు పడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని సాధారణ పౌరులుగా తీర్చిదిద్దడానికి సహాయం చేస్తుందన్నారు. వ్యసనం తీవ్రమైన సమస్య అని దాని పరిష్కారం కోసం డి అడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోవడం ముఖ్యమన్నారు. ఈ విషయంలో న్యాయసేవాధికార సంస్థ వైద్యశాల వారి సమన్వయంతో అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఈ అవకాశాన్ని జిల్లాకేంద్రంలోని పౌరులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ వ్యసనానికి కారణమయ్యే పదార్థాల నుండి శరీరాన్ని సురక్షితంగా బయటపడేలా వైద్య పర్యవేక్షణలో చేస్తారని, వ్యసనంతో ముడిపడి ఉన్న మానసిక సమస్యలను పరిష్కరించడానికి కౌన్సిలింగ్, థెరపిలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ విషయంలో కోర్ట వారికి పూర్తి సహకారాన్ని అందించి బాధితులకు న్యాయం చేస్తామని హామి ఇచ్చారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమంలో**

**పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి మన జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేడ్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యాతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షి ంచారు.

## కాళేశ్వరంలో ఘనంగా పోలాల అమావాస్య వేడుకలు

**-ఆలయంలో పలు ప్రత్యేక పూజలు**

**-ఆకట్టుకున్న ఎద్దుల ప్రదక్షిణలు**

కాళేశ్వరం, ఆగష్టు 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆవరణలో శనివారం పోలాల అమావాస్య వేడుకలను పురస్కరించుకొని విశేషంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయాన్నే పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు తమ పంటలకు తోడుగా ఉండే ఎడ్లకు పూలదండలు, గజ్జెలు, కొత్త కన్నాలు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం చుట్టూ ఎద్దులతో ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కొన్ని గ్రామాల్లో దేవతలైన పోచమ్మ, పోలేరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయేతర కుటుంబాల్లో మట్టితో చేసిన ఎద్దుల ప్రతిమలకు ఇంట్లోనే పూజలు చేశారు. పండుగను పలు చోట్ల ఆయా విధాలుగా జరుపుకున్నారు. పోలాల అమావాస్య రోజున పిల్లల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం పోలమ్మ దేవతను పూజించారు. వివాహితులు, సంతానాన్ని కోరే వారు ఈ వ్రతాన్ని బతుకమ్మ పద్ధతిలో నిర్వహిస్తూ దేవుడికి కంద మొక్కతో పూజ చేశారు. కొన్ని చోట్ల సాంప్రదాయ ఎద్దులకు బదులు ట్రాక్టర్‌లను అలంకరించి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించగా కొత్త సాంప్రదాయం కూడా కనబడింది.

## బిజెపి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం

భూపాలపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త

జయశంకర్ జిల్లాలో భూపాలపల్లి రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు పులిగుజ్జ రాజు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రజా సమస్యలపై డిప్యూటీ ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ గారు హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ద్వారా రైతులందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందిస్తామని చెప్పి కాలయాపనలు చేస్తుందని అన్నారూ రైతులకు వెంటనే పట్టాలు కోరారు. వర్షల వల్ల నష్టపోయిన రైతులకు ఫజల్ బీమా అమలయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి యూరియా అందించాలని అన్నారు. అనేక గ్రామాల్లో అంతర్గత రోడ్లు పూర్తిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు కావున వెంటనే అంతర్గత రోడ్లను నిర్మించాలని ఆజంనగర్ టు భూపాల్ పల్లికి రెండు బస్సులు నడిపించాలని అన్నారు ఒకట్జ్బ్బ్ నడుస్తుండడం వల్ల ప్రజలు ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రూరల్ మండలంలో ఒక గ్రంథాలయం మరియు రెండు గ్రామాలకు కలిపి ఒక ఆరోగ్య కేంద్రం వెంటనే మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బట్టు రవి, కంబాల రాజయ్య, ఊరేటి మునేందర్, జంజర్ల సురేష్, కంచం నరసింహా మూర్తి, తుమ్మేటీ దామోదర్ రెడ్డి, రవిరాజా, బాణాల మధుకర్, నల్లా సుఖేందర్ రెడ్డి, తాండ్ర హరీష్ ,ఆవుల సంతోష్, సిలోజు సాగర చారి,జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కొమురయ్య.

చిట్యాల, ఆగస్టు 23 ప్రభాతవార్త:



కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కానుగుల కొమురయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో కుమ్మరి సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మండల కమిటీని ఇన్ చార్జ్ నాయకుడు తాటి కంటి శంకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నైన్ పాక గ్రామానికి చెందిన పోతుగంటి బిక్షపతిని, ఉపాధ్యక్షులుగా ముచినిపర్తి, చిట్యాల గ్రామాలకు చెందిన కందికొండ రాజు, చిలువేరు సాంబయ్య, కోశాధికారిగా కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన చిలువేరు సంతోష్, సహాయ కార్యదర్శిగా గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన పోతుగంటి శంకర్, కార్యదర్శిగా నైన్ పాక గ్రామానికి చెందిన నల్లబెల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా అందుకు తండా గ్రామానికి చెందిన సముద్రాల దేవేందర్, ముఖ్య సలహాదారులుగా చింతకుంట రామయ్య పల్లి, చల్లగరిగా, జడల్ పేట, గోపాలపురం గ్రామాలకు చెందిన పోతుగంటి రాజలింగు, గొడిశాల రాజు, భాస్కర్, తాటి కంటి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా నియమించినట్లు ఇన్చార్జి నాయకుడు తాటి కంటి శంకర్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొమురయ్య మాట్లాడుతూ కుమ్మరి కులస్తులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించి, ఆదుకోవాలని కోరారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కుమ్మరి కులస్తులకు , స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

రేగొండ ఆగస్టు 23 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథల మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కుంట్ల లక్ష్మీ నరాజ్యం (50) శుక్రవారం సాయంత్రం వ్యవసాయ పనుల నిమిత్తం చేను వద్దకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన వెంగళ నర్సయ్యతో మంచినీళ్లు తాగడానికి వెళ్తున్నానని చెప్పినట్లు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో గ్రామ శివారులో ఉన్న వ్యవసాయభాను వెతుకుతున్న క్రమంలో గ్రామానికి చెందిన కోనూరు చక్రపాణి వ్యవసాయ భాయ్ వద్ద చెప్పులు ఉన్నట్లు గమనించినట్లు తెలిపారు. దీంతో బావిలో దిగి వెతకగా లక్ష్మీ నరాజ్యం మృతి దేహం బయటపడింది. దీంతో మృతిని భార్య లక్ష్మి మ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై కే రాజేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి దేహాన్ని బయటకి తీశారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

## వార్త ఎఫెక్ట్

### వార్త కథనానికి స్పందన

### అండర్ టన్నెల్స్ లో షిల్ట్ ఎత్తివేత

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు23

ఆగస్టు 14 వ తారీఖు న సీతారామ లోగుట్టు కథనంగా అండర్ టన్నెల్స్ లో షిల్ట్ ,రైతుల నష్టాలు,కష్టాలు ప్రాతిపదికన వార్త ను ప్రచురించిన విషయం విదితమే.ఈ మేరకు సీతారామ ప్రాజెక్టు అధికారులు అండర్ టన్నెల్స్ నిర్మించిన గుత్తేదారు తో సంప్రదింపులు జరిపి మట్టి రాయి తో పూడిపోయిన అండర్ టన్నెల్స్ లోని షిల్ట్ ను తీసివేస్తున్నారు.సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టం జరుగకుండా సమస్యను పరిష్కరించేలా చేసిన ప్రభాత వార్త ను రైతులు ప్రశంసించారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

భూపాలపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి మన జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.ప్రభుత్వం విద్యాతో పాటు సమానాంతరంగా క్రీడలకు అత్యున్న ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షి ంచారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానం వరకు జాతీయ క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఊపి రన్ ప్రారంభించి క్రీడా జ్యోతి తో రన్ ప్రారంభించారు. ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడల ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రముఖులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మీ , జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో ఉపాధ్యాయుల మధ్య గొడవ

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం..

### స్కూల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ..

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :



భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థత గురై జిల్లా కేంద్రంలోని ప్రధాన జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందింది తెలిసింది,, ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరే శనివారం ఉదయం అర్బన్ రెసిడెన్షియల్ స్కూలుకు చేరుకొని విద్యార్థులతో ఈ ఘటనపై మాట్లాడారు దీంతో విద్యార్థులు స్కూల్లో నెలకొన్న ఉపాధ్యాయుల గొడవల కారణంగానే ఓ టీచర్ వాటర్ ట్యాంకులో మందు కలిపినట్టు విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు.. అక్కడే ఉన్న మోనో మందు కలిపిన సీసాను మరియు టీచర్ వాడిన దుప్పటి లో మందు సీసాను విద్యార్థులు ఎమ్మెల్యేకు చూపించారు.. దీంతో ఎమ్మెల్యే పోలీస్ అధికారులను విచారణ చేయవలసిందిగా కోరగా పోలీసులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ విషయంపై ఫిర్యాదు చేశారు.. పోలీసులు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పెండ్యాల రాజేందర్, ఇతరులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు.



## యుఆర్ఎస్ పాఠశాల టీచర్లపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ డిమాండ్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి యుఆర్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి టీచర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు యుఆర్ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అక్కడున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యుఆర్ఎస్ టీచర్లు ఐక్యత లేకపోవడం వల్లనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా టీచర్లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కక్ష సాధింపు చర్య కోసమే తాగేది మంచినీళ్లలో విషపూరిత రసాయనాలు కలపడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని బాధ్యుడిపై చట్టరీత్యా శిక్షి ంచాలని కోరారు. మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా యుఆర్ఎస్ పాఠశాల టీచర్లు అందరిని తొలగించాలని కోరారు. అస్వస్థకు గురైన 11 మంది విద్యార్థులను కార్పొరేట్ వైద్యం అందించాలని కోరారు. యుఆర్ఎస్ పాఠశాలకు వారానికి ఒకసారి అధికారులు పర్యవేక్షి ంచాలని విద్యార్థులకు ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. యుఆర్ఎస్ టీచర్లపై చర్యలు తీసుకోకపోతే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని జోసెఫ్ హెచ్చరించారు

## ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సహాయం.

పినపాక,ప్రభాత వార్త,ఆగస్టు 23.

చదువులో ప్రతిభదాదుతూ ఇటీవలే తండ్రిని కోల్పోయిన విద్యార్థికి శ్రీవిద్య జూనియర్ కళాశాల యాజమాన్యం మానవత్వం చాటుతూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.రాచకొండ సిద్దార్థ అనే విద్యార్థి తమ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఇటీవల తండ్రి సాంబయ్య ను కోల్పోయాడు.ఆర్థిక పరిస్థితులు బాగాలేదన్న విషయం గమనించిన శ్రీవిద్య కరస్పాండెంట్ నిరోషా రెడ్డి 20వేల రూపాయల ఆర్థిక సహాయం,50 కేజీల బియ్యంను ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కళాశాలలో శనివారం అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి,సిబ్బంది బాలకృష్ణ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.